# 13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం - 1900-1950

**భాగం - I**

1. 20వ శతాబ్దపు ఆరంభంలో ప్రపంచ జనాభా ................ కోట్లు **(160 కోట్లు)**
2. యూరప్ ఖండంలో మొదటి పారిశ్రామికంగా అగ్రామి ....................దేశం ! **(బ్రిటన్, ఇంగ్లాండ్)**
3. ఎరిక్‌మాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని ............... యుగంగా పేర్కొన్నాడు. **(తీవ్ర సంచలనాల యుగం)**
4. తీవ్ర ఆర్థిక మాంద్యం (గ్రేట్ ది ప్రెషన్) .......... దేశంలో ప్రారంభమైనది ............ సం॥లు. **(అమెరికా సంయుక్త రాష్ట్రాలు, 1929 సం॥)**
5. కేంద్రరాజ్యాలకు నాయకత్వం వహించిన దేశం ................... **(జర్మనీ)**
6. మొదటి ప్రపంచ యుద్ధం .............. సం॥ము ప్రారంభమైనది. **(1914 సం॥లో)**
7. అర్చద్యూక్ ఫ్రాంజ్ పెర్దినాండ్ ................ దేశస్థుడు. **(ఆస్ట్రియా)**
8. నానాజాతి సమితి స్థాపకుడు .................... **(ఉడ్రోవిల్సన్)**
9. బ్రిటన్ మహిళలకు ఓటు హక్కు కల్పించిన సం॥ము ...................... **(1918 సు॥)**
10. ఇటలీలు ................ జర్మనీలు .............. రెండు విధ్వంసకర రూపంలోని దురహకార పూరిత జాతీయవాదాలు. **(ఫాసిజం, నాజీయిజం)**
11. రష్యా ............. సం॥ములో యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్ (USSR) గా ఏర్పడింది. **(1924 సం॥ము)**
12. అమెరికా, జపాన్‌లోని ............... , .............. నగరాలపై అణుబాంబులను వేసింది. **(హిరోహిసా, నాగసాకి)**
13. నాజీల రహస్య పోలీసు దళాన్ని ............ అంటారు. **(గెస్టోఫా)**
14. రెండవ ప్రపంచ యుద్ధానికి ప్రధాన కారణం ............... **(పోలండ్‌పై హిట్లర్ దాడి)**
15. జర్మనీని వైమల్ గణతంత్ర రాజ్యంగా ప్రకటించిన సంవత్సరము ................. **(1919)**

**ఈక్రింది వాటిని జతపరచుము.**

**1.**

| | **A** | | **B** |
|---|---|---|---|
| i) | మొదటి ప్రపంచ యుద్ధం | (     ) | a) 1945 |
| ii) | వర్సయిల్స్ ఒప్పందాలు | (     ) | b) సాయుధ శాంతి |
| iii) | ఐక్యరాజ్య సమితి | (     ) | c) 1870 |
| iv) | ఫ్రాంకో–ప్రష్యన్ యుద్ధం | (     ) | d) ఫ్రాంజ్ పెర్దినాండ్ హత్య |
| v) | రహస్య ఒప్పందాలు | (     ) | e) జర్మనీపై తీవ్ర షరతులు |

**జవాబులు**

1. d e a c b

## ఒక్క వాక్యములో సమాధానములు వ్రాయండి.

**1. త్రైపాక్షిక కూటమిలుని దేశాలు ఏవి ?**

**జ.** జర్మనీ, హంగరీ, ఇటలీ, ఆస్ట్రియా.

**2. సామ్రజ్యవాదం అనగానేమి ?**

**జ.** వలసరాజ్య విస్తరణలు ఏర్పడ్డ శత్రుత్వమే సామ్రాజ్యవాదం.

**3. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమి ?**

**జ.** ఆస్ట్రియా రాకుమారుడు ఫెర్డినాండ్‌ను, అతని భార్య సాహియాను సరయోమ నగరంలో ఒక సెర్బియన్ హత్య చేయడం.

**4. ఫాసిజం అనే పదానికి అర్థం ?**

**జ.** ఫాజిసం అనగా కడ్డీల కట్ట.

**5. తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల ఏర్పడిన పరిణామాలలో ఏదైనా ఒక దానిని తెల్పండి.**

**జ.** 1. తీవ్ర ఆర్థిక మాంద్యం వల్ల కర్మాగారాలు మూతపడి లక్షలాది మంది కార్మికులు తమ ఉద్యోగాలు కోల్పోయారు.

2. కర్మాగారాలు మూతపడటంతో తమ ఉత్పత్తులకు గిరాకీ లేక వేలాది రైతుల తమ ఉత్పత్తులు ధరలు తగ్గి నష్టపోయారు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలక ఏలా దారితీసిందని నీవు భావిస్తావు ?**

**జ.** 1. పారిశ్రామికీకరణ సాధించిన యూరపు దేశాలు తమ పరిశ్రమలకు కావలసిన కోసం, ఆసియా, ఆఫ్రికా ఖండాలతో వలస రాజ్యాల స్థాపన కొరకు పోటీ

2. వలస రాజ్యాల స్థాపన కొరకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన యూరప్ రాజ్యాల మధ్య శత్రుత్వాలు ఏర్పడి యుద్ధాలకు దారితీసాయి.

3. పారిశ్రామికీకరణ వల్ల ఆధునిక ఆయుధాలు ఆవిష్కరింపబడతాయి.

4. ఆధునిక యుద్ధాలక దారితీసింది. ఉదా : అణబాంబులు.

**2. తమదేశం పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇతర దేశాలలో యుద్ధానికి దారితీస్తుందా ?**

**జ.** 1. తమదేశం పట్ల ప్రజలకు ఉన్న ప్రేమను జాతీయతా భావం అంటారు.

2. జాతీయతా భావం ఉండడం మంచిదే. ఇది సాధారణంగా ఉండే యుద్ధాలను దారితీయదు.

3. జాతీయతాభావం దురహంకారంగా, ఇతర దేశాల పట్ల ద్వేషాన్ని కలిగించేదిగా, తమ జాతి గొప్పది అనే భావం కలిగినపుడు యుద్ధాలకు దారితీస్తుంది.

4. జర్మనీ, ఇటలీ జాతీయతా భావనలు రెండవ ప్రపంచయుద్ధానికి దారితీసాయి.

**3. దురహంకార పూరిత జాతీయతావాదం, సామ్రాజ్యవాదం, అధికార కేంద్రాలు, మిలటరీ వాదం ఇప్పుడు కూడ ఉన్నాయా? మీ అభిప్రాయం తెల్పండి.**

**జ.** 1. సైనికవాదం నేటికి ఉంది. ప్రపంచ దేశాలు శత్రుదేశాలు పోటీ పెట్టుకొని దాదాపు అన్ని దేశాలు, సైన్యాన్ని, ఆధునిక ఆయుధాలను పెంచుకుంటూనే ఉన్నాయి.


2. ప్రస్తుత ప్రపంచ ఏకధృవ ప్రపంచంగా ఉంది. అమెరికా ఒక్కటే అగ్రరాజ్యంగా ఉంటూ ప్రపంచ పోలీస్‌గా వ్యవహరిస్తుందని ఒక వాదన.

3. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ధనిక దేశాలు బహుళజాతి వ్యాపార సంస్థల ద్వారా నేటికీ వెనుకబడిన దేశాల ఆర్థిక వనరులు దోచుకుంటున్నాయి అనే వాదన కూడ ఉంది.

4. శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞాన పరిశోధన ద్వారా వెనుకబడిన దేశాలను సంపన్న దేశాలు తమ ఆధీనంలోనే నేటి ఉంచుకొన్నాయి అనే వాదన ఉంది.

**4. క్రింది సమాచారాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబు రాయండి.**

**జ. యుద్ధమరణాలు 1500–1999**




**A) 1770–1799; 1800 – 1899** ఈ రెండు శతాబ్దాలలోను యుద్ధ మరణాలకు సంబంధించి ఏమి గమనించారు ?

**జ.** యుద్ధ మరణాలు చాలా పెరిగాయి.

**B)** ఏ శతాబ్దంలో యుద్ధ మరణాలు, ప్రతి వెయ్యిమందికి మరణాలు రెండు ఎక్కువగా ఉన్నాయి ?

**జ.** 1900 – 1999

**C) 1500 – 1599** కాలంలో ప్రతి వెయ్యిమందికి మరణాలు ఎన్ని ?

**జ.** 3 : 1

**D) యుద్ధ మరణాలు క్రమంగా పెరగడానికి కారణమేదైనా ఉండవచ్చా ?**

**జ.** ఆధునిక ఆయుధాలు, యుద్ధరీతులు.

**E) ఈ సమాచారం ఏ అంశాన్ని తెలియజేస్తుంది ?**

**జ.** 16వ శతాబ్దం నుండి 20వ శతాబ్దం వరకు సంబంధించిన మరణాల గూర్చి తెలియజేస్తుంది.

**5. పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం :**

ప్రపంచ యుద్ధాల కారణంగా ఎంతోమంది మరణించారు. గాయపడ్డారు. మొదటి ప్రపంచ యుద్ధం దాదాపు కోటి మంది, రెండవ ప్రపంచ యుద్ధంలో 2–2.5 కోట్ల మంది చనిపోయారు. చనిపోయిన వారిలో 40 సం॥ల లోపు వాళ్ళు పురుషులే ఈ రెండు యుద్ధాల వల్ల మారణాయుధాల పోటీ ప్రత్యేకించి అణుబాంబులు, రసాయనిక ఆయుధాలు పోటీ పెరిగింది. ఇటువంటి ఆయుధాలు ప్రమాదవశాత్తు పేలిపోయినా పూర్తి వినాశనం. మానవ నష్టం జరిగే ముప్పును భయంతో ప్రపంచం ఈ నాటికీ జీవిస్తూ ఉంది.

నేడు మరో ప్రపంచ యుద్ధం వస్తే అది ప్రపంచ మానవులందరికీ అత్యంత ప్రమాదకరం – వ్యాఖ్యానించండి.

1. మొదటి ప్రపంచ యుద్ధంలో దాదాపు కోటిమంది రెండవ ప్రపంచ యుద్ధంలో 2 నుండి 2.5 కోట్ల మంది చనిపోయారు.
2. అప్పటికి, నేటికీ యుద్ధ పద్ధతిలో, యుద్ధ సామాగ్రిలో ఎంత మార్పు వచ్చింది.
3. అత్యంత ప్రమాదకరమైన విధ్వంసక ఆయుధాలు కనుగొన్నారు.
4. అనేక దేశాలు అణ్వాయుధాలను సంపాదించుకున్నాయి.
5. వారు ప్రపంచ యుద్ధం గనుక వస్తే అది కొన్ని దేశాలకు పరిమితి కాదు.
6. అణుబాంబులు ఉపయోగిస్తే ప్రపంచ మానవులందరికీ ప్రమాదం.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఏలా ప్రభావితం చేశాయి ?**

**జ.** 1. 19వ శతాబ్దంలో "జాతీయతా భావం" ఒక మంచి ప్రేరేపణగా పనిచేసింది.

2. ఆధునిక జాతీయ రాజ్యాలు ఏర్పడడానికి, జర్మనీ, ఇటలీ ఏకీకరణకు తోడ్పడింది.
3. తరువాత కాలంలో జాతీయతాభావం దురహంకార పూరితమై తమపట్ల గర్వాన్ని, ఇతరుల పట్ల ద్వేషాన్ని కలిగించింది.
4. జర్మనీలు నాజీయిజం, ఇటలీఫాసిజం, విధ్వంసకర రూపంలో దురహంకార జాతీయవాదాన్ని రెచ్చగొట్టాయి.
5. ప్రపంచ ఆదిపత్యానికి పోటీపడి ప్రపంచ యుద్ధాలకు దారితీసింది.

**2. 20వ శతాబ్దం "తీవ్ర సంచలనాల యుగం" అంటారు. వివరింపుము.**


**జ.** 1. **అసంఖ్యాక ప్రాణనష్టం :** ప్రపంచ యుద్ధాల కారణంగా తీవ్రస్థాయిలో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగింది.

2. **ఆయుధాల పోటీ :** ప్రపంచ యుద్ధాల వలన అణుబాంబులు, రసాయనిక ఆయుధాల్ని సమకూర్చుకోవడంలో పోటీపడ్డారు.
3. **ప్రజాస్వామ్య సూత్రాల పునరుద్ఘాటన :** అధికారం ప్రజాస్వామ్యంగా ఉండాల్సిన అవసరం ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడింది.

**4. అధికార సమతౌల్యంలో మార్పు :** ప్రపంచ యుద్ధం తరువాత అనేక వలస రాజ్యాలు స్వతంత్రం పొంది కొత్త రాజ్యాలుగా అవతరించడంలో ప్రపంచ రూపురేఖలు మారాయి.

**5. అంతర్జాతీయ సంస్థలు :** శాంతి భద్రతల పరిరక్షణ కోసం, నానాజాతి సమితి, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐక్యరాజ్య సమితి ఏర్పాటయింది.

**3. గ్రాఫ్‌ను పరిశీలించి, ప్రశ్నలక సమాధానం ఇవ్వండి.**




**1. ఈ గ్రాఫ్ దేనిని తెలుపుతుంది ?**

**జ.** ప్రపంచ దేశాల ఆయుధ పోటీని తెలుపుతుంది.

**2. అత్యధికంగా ఆయుధాలు తయారైన సంవత్సరమ ఏది ?**

**జ.** 1914 సం॥రము.

**3. ప్రతి 10 సంవత్సరములకు సైనిక ఖర్చు ఎందుకు పెరిగి ఉంటుంది ?**

**జ.** సైనిక ఖర్చు పెరగడానికి కారణం ప్రపంచ దేశాల మధ్య అభద్రతా భావం ఏర్పడింది.

**4. ఆయుధాలపై ధనాన్ని ఖర్చు చేసిన దేశాలేవి ?**

**జ.** జర్మనీ, ఆస్ట్రియా, హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్.

❖❖❖

# 14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం - 1900-1950 భాగం – II

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. రష్యా పార్లమెంటు ................ **(డ్యూమా)**
2. గొప్ప ఆర్థిక మాంద్యము .............. దేశంలో మొదట ప్రారంభమైనది. **(అమెరికా సంయుక్త రాష్ట్రాలు)**
3. మొదటి ప్రపంచ యుద్ధం ...................... సంధితో ముగిసినది. **(వర్సెయిల్స్ సంధి)**
4. .................... బొల్షివిక్కులకు నాయకత్వం వహించాడు. **(లెనిన్)**
5. USSR ఏర్పడిన సంవత్సరము ................... **(1921)**
6. జర్మనీ రాజధాని ........... **(బెర్లిన్)**
7. జపాన్ లొంగిపోయిన సంవత్సరము .............. **(1945)**
8. జాన్ కీన్స్ ................. **(ఆర్థికవేత్త)**

**II. ఈక్రింది వాటిని జతపరచుము.**

**1.**

| | A | | | B |
|---|---|---|---|---|
| i) | వర్సయిల్స్ సంధి | (   ) | a) | అమెరికా |
| ii) | రక్తసిక్త అదివారం విప్లవం | (   ) | b) | ఉమ్మడి క్షేత్రాలు |
| iii) | పెర్ల్‌హార్బర్ | (   ) | c) | జపాన్ |
| iv) | స్టాలిన్ | (   ) | d) | 1919 |
| v) | కోమిన్‌టర్న్ ఏర్పాటు | (   ) | e) | 1905 |
| vi) | DIET | (   ) | f) | 1898 |

**జవాబులు**

1. d e a b c

**ఒక మార్కు ప్రశ్నలు**

**1. సంక్షేమ రాజ్యాలు అనగానేమి ?**

**జ.** ప్రజల సంక్షేమంకోసం ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, సామాజిక, భద్రతలను చేపట్టే రాజ్యాలు.

**2. అమెరికా, కొత్త ఒప్పందాన్ని ప్రకటించిన అధ్యక్షుడు ఎవరు ?**

**జ.** రూజ్‌వెల్ట్

**3. "గెస్టాపో" అనగానేమి ?**

**జ.** జర్మనీలోని రహస్య పోలీసు బృందం.

**4. రష్యా సమాఖ్యలో కలిసి యున్న దేశాలేవి ?**

**జ.** రష్యా, ఉక్రెయిన్, ఉజ్బెకిస్తాన్, కజికిస్తాన్, తజకిస్తాన్, తుర్కోమానియా.

**5. జర్మనీ పార్లమెంట్‌ని ఏమంటారు ?**

**జ.** రీచ్‌స్టార్

**6. సైనిక ఒప్పందాలు అనగానేమి ?**

**జ.** ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో అమెరికా పూర్వ రష్యాలు ఎవరికి వారు చేసుకొన్న ఒప్పందాలను సైనిక ఒప్పందాలు అంటారు.

**7. జర్మన్ ఆర్థిక పునర్నిర్మాణ బాధ్యతను హిట్లర్ ఎవరికి అప్పగించరాదు ?**

**జ.** జర్మన్ ఆర్థిక పునర్నిర్మాణ బాధ్యతను హిట్లర్ హజాల్మర్ షాకిక్ట్"కి అప్పగించారు.

**8. లెనిన్ పూర్తి పేరు ?**

**జ.** వాదిమిర్ ఇలిచ్ ఉలియన్వ్

**9. యూనియన్ ఫాం నవలలో జార్జ్ అర్వెల్ ప్రధానంగా చూపించినది ఏమిటి ?**

**జ.** రష్యన్ విప్లవంలోని ఆదర్శాలను U.S.S.R ఏలా నీరు కార్చిందో చూపారు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. రష్యన్ విప్లం వలన సమాజంలో వచ్చిన మార్పులను తెచ్చింది అవి ఏమిటి ?**

**జ.** 1. కులీనులు మరియు చర్చ గల భూమిని జతీయం చేసి దానిని రైతులకు పంచిపెట్టారు.

2. ప్రైవేటు ఆస్తి తొలగించి, పరిశ్రమలు జాతీయం చేయబడ్డాయి.

3. పంచవర్ష ప్రణాళికలతో దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేసారు.

4. ధరలను నియంత్రించి, బ్యాంకులు జాతీయం చేసారు.

**2. కింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని సమాధానం రాయండి.**

"అన్నింటికంటే బలమైన జాతికి ప్రపంచాన్ని ఓడించే హక్కు ఉందని హిట్లర్ వాదించాడు.

భూమి ఎవరికి కేటాయింపబడలేదు. ఎవరికీ బహుమతిగా కట్టబెట్టలేదు. తమ హృదయాలలో దానిని జయించగల సాహసం. దానిని కాపాడుకోగల బలం. దానిని దున్నగల శ్రమ చెయ్యగల ప్రజలకు దేవుడు దానిని ఉద్దేశించటానికి ఉన్న హక్కు. ఈ హక్కు ఆధారంగా బలమైన జాతి తన జనాభాకి తగినట్టు సరిహద్దులను విస్తరించుకుంటుంది.

ప్రపంచాన్ని జయించాలన్ని భావనను హిట్లర్ ఇక్కడ ప్రతిపాదిస్తున్నాడా? బలం, శక్తి ఉన్నవాళ్ళకే ఈ ప్రపంచం చెందాలని మీరు అనుకుంటున్నారా ?

**జ.** 1. అవును, హిట్లర్ ప్రపంచాన్ని జయించాలన్న భావనను ఇక్కడ ప్రతిపాదించాడు.

2. బలం, శక్తి ఉన్నవాళ్ళకే ప్రపంచం చెందాలనడం సరైంది కాదు. బలవంతులతో పాటు బడుగు, బలహీనవర్గాల వారు కూడ సమాన అవకాశాలు పొంది, సుఖజీవనం సాగించాలి.

**3. ప్రపంచ ఆర్థికమాంద్యంలో జరిగిన పరిణామాలు ఏవి ?**

**జ.** 1. ఉపాధి అవకాశాలు కోల్పోయి, యువత వీధిన పడింది.

2. కరెన్సీ విలువ పడిపోయి, ఉద్యోగస్తుల, ఫించనుదారుల పొదుపులు కరిగి పోయాయి.

3. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పనిపోయి, రైతులు కుప్పకూలిపోయారు.

4. తమ పిల్లల కడుపునింపలేక మహిళలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురి అయినారు.

**4. క్రింది కాల పట్టికను పరిశీలించి ప్రశ్నలకు జవాబు వ్రాయండి.**

**జ.**

| **కాలపట్టిక** | |
|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 |
| హిట్లర్ జర్మనీ చాన్సలర్ కావడం | జనవరి 30, 1933 |
| జర్మనీ పోలెండ్‌పై దండెత్తడం | సెప్టెంబర్ 1, 1939 |
| రెండవ ప్రపంచ యుద్ధ ప్రారంభం | జూన్ 22, 1939 |
| U.S.S.R. పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 |
| యూదులపై సామూహిక హత్యకాండ | జూన్ 23, 1941 |
| U.S.A. రెండవ ప్రపంచ యుద్ధాలు చేరడం | డిసెంబర& 8, 1941 |
| సోవియట్ సేవలు ఔష్ విద్‌కు విముక్తి | జనవరి 27, 1945 |
| యూరప్‌లో కూటమి సాధించిన విజయం | మే 8, 1945 |

**1. రెండవ ప్రపంచ యుద్ధం ఏ కారణం చేత ప్రారంభమైనది ?**

**జ.** పోలెండ్‌పై హిట్లర్ దాడి చేయడం వలన రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనది.


**2. ప్రపంచ చరిత్రలో 1941 సం॥లో జరిగిన కీలక ఘట్టాలేవి ?**

**జ.** 1. U.S.S.R.పై జర్మనీ దండెత్తడం

2. యూదులపై సామూహిక హత్యాకాండ

3. U.S.A. రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం.

**3. ఈ క్రింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**




**1942 జపాన్ నియంత్రణలో ఉన్న ప్రాంతం ముద్రించాలి.**

**ఎ) జపాన్ నియంత్రణలో లేని దేశాలు రెండింటిని వ్రాయండి.**

**జ.** U.S.S.R., మంగోలియా, చైనా, టిబెట్.

**బి) జపాన్ నియంత్రణలో ఉన్న జపాన్‌కు పశ్చిమ వైపు ఉన్న రెండు దేశాలు ఏవి ?**

**జ.** తైవాన్, హాంగ్‌కాంగ్, సింగపూర్.

**నాలుగు మార్కుల ప్రశ్నలు**

**1. నాజీ జర్మనీల చేతిలో యూదులు ఏ విధమైన వేదింపులకు గురయ్యారు ?**

**జ.** 1. నాజీ జర్మనీలో యూదులను వీధులు శుభ్రంచేసే పనికి వినియోగించేవారు.

2. యూదులను రెండవ తరగతి పౌరులుగా గుర్తించి చట్టం అమలు చేయబడింది.

3. జర్మనీలు 1933 వ సం॥లో చేయబడిన చట్టాల ప్రకారం యూదులు ప్రభుత్వ పాఠశాలలను, సినిమా థియేటర్లలో సెలవులలో విడుదలకు అనుమతించబడలేదు.

4. యూదుల దుకాణాలు ధ్వంసం చేసేవారు.

5. లేదు కేవలం కొన్ని దేశాలలో మాత్రమే కొంతమంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూడబడుతున్నారు.

**2. కింది సమాచారమును చదివి ప్రశ్నకు సమాధానము వ్రాయండి.**

1924లో లెనిన్ చనిపోయిన తరువాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా స్టాలిన్ అయ్యాడు. తరువాత దశాబ్దాలలో అతడు తన పూర్తి నియంత్రణను సాధించుకొని వ్యతిరేకత అన్నది లేకుండా చేశాడు.ఎవరూ శాసించటానికి లేని అధికారంతో సోవియట్ రష్యాని బలమైన ఆర్థికశక్తిగా మలిచాడు.

**1. స్టాలిన్ కాలంలో రష్యా అగ్రశ్రేణి రాజ్యంగా ఎలా రూపొందింది ?**

**జ.** 1. రష్యాలు పెట్టుబడిదారి విధానాన్ని తొలగించి సామ్యవాద వ్యవస్థను నిర్మించాడు.

2. రష్యా ఆర్థిక అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలను రూపొందించాడు.

3. భారీ పరిశ్రమల స్థాపనకు పూనుకొని నూతన పారిశ్రామిక విప్లవాన్ని ప్రోత్సహించాడు.


4. ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలు రూపొందించబడ్డాయి.

5. సమ్మెలు నిషేధింపబడిన ట్రేడ్ యూనియన్‌లు అనుమతింపబడ్డాయి.

**3. ప్రపంచ పటములో ఈ క్రింది వానిని గుర్తించండి.**

**ఎ)** 1) బ్రిటన్ 2) వియత్నాం 3) చైనా 4) జపాన్ 5) న్యూయార్క్ (లేదా)

**బి)** 1) ఫ్రాన్స్ 2) జర్మనీ 3) క్యూబా 4) అమెరికా 5) నార్వే




❖❖❖

# 15. వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** **½ మా**

1. 20వ శతాబ్దం ఆరంభంలో చైనా పరిపాలించిన చక్రవర్తులు................ **(మంచూ)**
2. ఆధునిక చైనా నిర్మాతగా ................. ను పరిగణిస్తారు. **(సన్‌యెట్‌సేన్)**
3. ప్రజలు కలిసి పనిచేసే సహజాత అలవాటుని పెంపెందించుకోవాలని కోరినవారు ..................**(చియంగ్ కై షేక్)**
4. సి.సి.పి. అనగా ........................ **(చైనా కమ్యూనిస్ట్ పార్టీ)**
5. మావో జెడాంగ్ చైనాలో ..................... పార్టీకి నాయకుడయ్యాడు. **(సి.సి.పి.)**
6. 1931 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద బియ్యం ఎగుమతి దేశం ..................... **(వియత్నాం)**
7. చైనా ప్రజల గణతంత్రం ఏర్పడిన సంవత్సరము ........................ **(1949)**
8. వియత్నాం కమ్యూనిస్టు పార్టీ (వియత్నాం కాంగ్‌సాన్‌డాండ్) ని ఏర్పాటు చేసినది. **(హోచిమిన్)**
9. 1954లో వియత్నాం యొక్క వియత్‌మిన్ సభ్యుల చేతిలో ఫ్రెంచివారు ............ దగ్గర ఓడిపోయారు. **(ఓన్ బీన్ పు వద్ద)**
10. నైజీరియా ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ................ సం॥ములో ఎన్నుకుంది. **(1999)**
11. నైజర్ డెల్టాలో ................... సంవత్సరములో చమురు కనుగొన్నారు. **(1950)**
12. విభజించు పాలించు అన్నది ఎవరి సిద్ధాంతము ?................... **(బ్రిటీష్)**
13. కెన్‌సారో వినా ................ దేశపు మానవ హక్కుల నేత **(నైజీరియా)**

**II. క్రింది ప్రశ్నలకు ఒక్కమాటలో సమాధానము వ్రాయుము.** **1 మా.**

**1. ఆడపిల్లల పాదాలు పూర్తిగా పెరగకుండా నిరోధించే క్రూరమైన సంప్రదాయం ఏ దేశంలో ఉంది ?**

**జ.** చైనా

**2. లాంగ్ మార్చ్ అనగానేమి ?**

**జ.** 1934లో మావోజెడాండ్ 6000 మైళ్ళ కష్టభూయిష్టమైన పాదయాత్ర చేశారు. దీనినే లాంగ్‌మార్చ్ అంటారు.

**3. ఏజెంట్ ఆరెంజ్ అనగానేమి ?**

**జ.** ఏజెంట్ ఆరెంజ్ ఆకులు రాలిపోయేలా చేసి మొక్కల్ని చంపే విషం.

**4. N.L.F. ను విస్తరించుము.**

**జ.** జాతీయ విముక్తి సమాఖ్య.

**5. N.C.N.C. ని విస్తరించుము.**

**జ.** నైజీరియా, కెమరూన్ల జాతీయ సంఘం.

**6. చైనాలో గణతంత్ర విప్లవం తరువాత కాలంలో ఆవిర్భవించిన ముఖ్యమైన రాజకీయ పార్టీలు ఏవి ?**

**జ.** ఈ కాలంలో 1. గుయోమిడాండ్ (జాతీయ ప్రజాపార్టీ) 2. చైనా కమ్యూనిస్టు పార్టీ (సి.సి.పి.) ఏర్పడ్డాయి.

**III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2 మా.**

**1. భూమిలేని రైతాంగానికి, భూమిలేని కార్మికులకీ మధ్య తేడా ఏమిటి ? (As-1)**

**జ.** 1. భూమిలేని రైతు అనగా భూస్వామి దగ్గర భూమిని కౌలుకి తీసుకొని సాగుచేసుకుంటూ జీవనాన్ని గడిపేవాడు. పంట పండిన తరువాత భూస్వామికి కౌలుగా తను పండించిన పంటలో కొంత మొత్తాన్ని చెల్లించవలసి వస్తుంది.

2. భూమి లేని కార్మికునికి సొంత భూమి అంటూ ఏమీ ఉండదు. వారిని వ్యవసాయ కూలీలంటారు. వీరు రోజువారీ వేతనానికి భూస్వాముల భూమిలో పనిచేస్తారు. వీరికి ఇచ్చే వేతనము చాలా తక్కువ.

**2. పౌరులపైనా, అడవుల మీద నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ వంటి రసాయనిక ఆయుధాలను అమెరికా ఉపయోగించటం సరైనదేనా ? (As-1)**

**జ.** 1. పౌరులపైనా, అడవుల మీద నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ వంటి రసాయన ఆయుధాలు అమెరికా ఉపయోగించటం సరైనది కాదు.

2. దీనివల్ల 14% వ్యవసాయ భూమి ఆయుధాల వల్ల పూర్తిగా దెబ్బతింది. అడవులు నాశనమయ్యాయి. చాలామంది పౌరులు మృత్యుతాత పడ్డారు.

3. ఈనాటికి కూడా ప్రజలపై దీని ప్రభావం ఉంది.

**3. వలసపాలిత ప్రాంతాలలో ఏ సామాజిక వర్గాలు ఏ స్వాతంత్ర్యంకోసం పోరాడాయి ? సమానత్వం, ప్రజాస్వామ్యం అన్న భావనలు వాళ్ళకు ఎందుకు ముఖ్యమైనాయి ?**

**జ.** 1. వలస పాలిత ప్రాంతాలలో కార్మికులు, రైతులు, చిన్న వర్తకులు మరియు గిరిజనులు స్వాతంత్ర్యం కోసం పోరాడారు.

2. స్వాతంత్ర్యాన్ని అనుభవించడానికి సమానత్వం మరియు ప్రజాస్వామ్యం అవసరము. అంతేకాక వలస పాలకుల దోపిడీకి గురికాకుండా ఉండటానికి, పేదరికాన్ని, అసమానతను తగ్గించటానికి కూడా ఇది కారణమవుతుంది.

**4. సన్-యెట్-సేన్ మూడు సిద్ధాంతాలు ఏవి ?**

**జ.** సన్-యెట్-సేన్ మూడు సిద్ధాంతాలు సన్, మిన్, చుయి. ఇవి ఏవనగా జాతీయవాదము, ప్రజాస్వామ్యము, సామ్యవాదము.

**IV. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 4 మా.**

**1. యుద్ధంలో గెలవడానికి సి.సి.పి.కి భూసంస్కరణలు ఎలా దోహదపడ్డాయి ? S.A. – 1**

**జ.** 1. చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా ఎదిగిన మావో జెడాంగ్ తన విప్లవ కార్యక్రమానికి రైతాంగాన్ని ఆధారంగా చేసుకొని భిన్నమైన పంథాని అవలంబించసాగాడు.

2. భూస్వామ్యాన్ని అంతం చెయ్యటానికి పోరాడేలా అతడు చైనా రైతాంగాన్ని సంఘటితం చేస్తూ రైతాంగ సైన్యాన్ని నిర్మించసాగాడు.

3. అంతేగాక భూస్వాముల భూమిని స్వాధీనం చేసికొని పునఃపంపిణీ చెయ్యడం ద్వారా బలమైన రైతాంగ సంఘాలను నిర్మించారు.

4. ఇతడి విజయాలు సి.సి.పి ని బలమైన రాజకీయ శక్తిగా రూపొందించి, చివరిగా గుయో మిండాంగ్‌పై విజయం సాధించేలా చేశాయి.

**2. రాచరిక పరిపాలనను పడదోసిన తర్వాత చైనాలో రెండు రకాల పాలనను ఏర్పడ్డాయి. వీటి మధ్య పోలికలు, తేడాలు ఏమిటి ?**

**జ.** రాచరిక పరిపాలనను పడదోసిన తర్వాత, సన్-యెట్-సెన్ నాయకత్వంలో గణతంత్ర రాజ్యము, మరియు మావోజెడాంగ్ నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడ్డాయి.

**పోలికలు :**

1. రెండు రకాల పాలనలలో అనేక సంస్కరణలు, విప్లవాత్మక చర్యలు అమలు చేయబడ్డాయి.
2. మహిళలకు రక్షణ మరియు పురుషులతో సమాన హోదా కల్పించారు.
3. భూస్వాముల భూములను జప్తుచేసి భూమిలేని పేదలకు పంచడం ద్వారా భూసంస్కరణలు సమర్థవంతంగా అమలు చేశారు.

**తేడాలు :**

| గణతంత్ర రాజ్యం | చైనా కమ్యూనిస్టు పార్టీ |
|---|---|
| 1. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, జాతీయ వాదం పునాదిగాఏర్పడింది. | 1. సామ్రాజ్యవాద వ్యతిరేకత ఏర్పడింది. |
| 2. పాఠశాలలను, విశ్వవిద్యాలయాలను విస్తరించారు. | 2. అక్షరాస్యత వ్యాప్తి చేయడానికి వయోజన రైతాంగ పాఠశాలలను స్థాపించారు. |
| 3. దీని సామాజిక మూలాలు పట్టణాలలో ఉన్నాయి. | 3. ఈ పార్టీ సామాజికాభివృద్ధి ఛాయలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నాయి. |
| 4. సైనిక దేశాన్ని నిర్మించటానికి ప్రాధాన్యతను ఇచ్చింది. | 4. స్వతంత్ర ప్రభుత్వం, సైన్యాన్ని ఏర్పరచారు. |

**3. స్వతంత్ర నైజీరియా దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏమిటి ? స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న సవాళ్ళలో పోలికలు, తేడాలు ఏమిటి ? (A.s. – 1)**

**జ.** 1. ప్రజాస్వామిక న్యాయపూరిత సమతుల్యం సాధించలేకపోవటం వల్ల దురదృష్టవశాత్తు అనతికాలంలోనే నైజీరియాలో పౌరయుద్ధం చెలరేగింది.

2. సైనిక పాలనలో అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘన కొనసాగాయి.

3. సైనిక నియంతృత్వ పరిపాలన కొనసాగింది.

4. ఇక్కడ చమురును వెలికితీసే హక్కులను డచ్‌షెల్ కంపెనీ నేతృత్వంలోని వివిధ బహుళజాతి కంపెనీలు పొందాయి.

5. 1990లో నైజర్ డెల్టా ప్రాంతాల ప్రజల ఆందోళన క్రమేపీ పెరిగి, స్థానిక గిరిజన తెగలు సంవత్సరాల తరబడి జరిగిన జీవావరణ నష్టానికి పరిహారం చెల్లించాలని, తను ప్రాంతంలోని చమురు వనరులపై తమకు నియంత్రణ కావాలని పోరాడారు.

అయితే స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో పరిస్థితులు నైజీరియాకు భిన్నంగా ఉన్నాయి. ఎందుకనగా అప్పటికే భారతదేశం ప్రజాస్వామ్య దేశం కావటం వల్ల శరణార్థులు పేదరికం, సంస్థానాల విలీనం వంటి సమస్యలు తలెత్తుతాయి.

**4. జాతీయ వాదానికి, ఖండాంతర ఆఫ్రికా భావానికి మధ్య తేడాలు ఏమిటో చర్చించండి. జాతీయతా వాదం అన్నది పరిమితమైన భావమా ? (A.s. – 4)**

**జ.** 1. జాతీయతావాదం అనేది ఒక్క దేశానికే పరిమితం. దేశభక్తి భావంతో, సమాజ ప్రయోజనాలకోసము ఒక దేశ పౌరులు చేసే ఉద్యమం జాతీయతా వాదం ఉద్యమం.

2. ఖండాతర ఆఫ్రికా భావం అనేది దేశ, తెగ తేడాలు లేకుండా ఆఫ్రికా ఖండంలోని అన్ని దేశాల ప్రజలందరినీ ఒకటిగా చెయ్యటానికి ప్రయత్నించింది. అంతేకాక వలసపాలనను, జాతి వివక్షతను వ్యతిరేకించటమే కాకుండా సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం అన్న సూత్రాల ఆధారంగా ఆఫ్రికా ఖండంలోని అన్ని తెగలు, ప్రజలు సమూహం మధ్య ఐకమత్యం సాధించడానికి ప్రయత్నించింది.

3. కాబట్టి ఖండాంతర ఆఫ్రికా భావంతో పోలిస్తే జాతీయతా వాదం పరిమితమైనది.

**5. భారతదేశం, వియత్నాంల లాగా స్వాతంత్ర్యంకోసం నైజీరియా మరీ అంత కష్టపడాల్సి రాలేదు. దీనికి కొన్ని కారణాలు తెల్పండి. (A.s. – 4)**

**జ.** 1. విభజించు, పాలించు అన్న బ్రిటీష్ వారి సిద్ధాంతానికి వ్యతిరేకంగా నైజీరియాలోని పాశ్చాత్య విద్య పొందిన కొంతమంది మేధావులు ఉమ్మడి నైజీరియా దేశం అన్న భావనను కలిగించి బ్రిటిషు వారికి వ్యతిరేకంగా పోరాడసాగారు.

2. నైజీరియాలో మొదటి రాజకీయ పార్టీ అయిన నైజీరియా జాతీయ ప్రజాస్వామిక పార్టీని స్థాపించిన హెర్బర్ట్ మకాలే (NSDP) మరియు అజికివె స్థాపించిన 'నైజీరియా యువ ఉద్యమం (NYM) మొదలగునవి జాతీయవాద ఉద్యమాన్ని బలపరిచాయి.

3. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత నైజీరియా ఆర్థికపరిస్థితి కష్టాలకు లోనవటంతో నైజీరియా జాతీయతా వాదం తీవ్రవాద భావాలకు గురయ్యి దానికి ప్రజల ఆదరణ పెరిగి బలం పుంజుకోసాగింది.

4. 1950ల నాటికి నైజీరియాలో ఉత్తర, తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో వలస పానను వ్యతిరేకిస్తూ మూడు ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి.

5. జాతీయ ఉద్యమ తీవ్రతను గుర్తించిన బ్రిటిషు పాలకులు నైజీరియన్లకు అధికారాన్ని అప్పగించాలని నిర్ణయించుకున్నారు.

6. రెండో ప్రపంచ యుద్ధంలో ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడంతో బ్రిటీష్ వలస దేశాలపై పెత్తనం చేసే శక్తి కోల్పోయింది. ఇది కూడా ఒక కారణం.

**V. పాఠ్యాంశాన్ని (ఇచ్చిన) చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించుట :**

1990ల కాలంలో ప్రత్యేకించి నైజర్ డెల్టా ప్రాంతంలో ప్రజల ఆందోళన క్రమేపీ పెరగసాగింది. స్థానిక గిరిజన తెగలు సంవత్సరాల తరబడి జరిగిన జీవావరణ నష్టానికి పరిహారం చెల్లించాలని, తమ ప్రాంతంలోని చమురు వనరులపై తమకు నియంత్రణ కావాలని పోరాడసాగాయి. ఈ ఆందోళన మొదటి జాతి ఆధారంగా సభ్యులలో ఐకమత్యం సాధించి శాంతియుతంగా ఉన్నది. ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త, పర్యావరణవాది అయిన కెన్ సారో వివాని అంతర్జాతీయ నిరసనల మధ్య మిలటరీ ప్రభుత్వం మరణశిక్ష వెయ్యటంతో పరిస్థితులు తీవ్రరూపం దాల్చాయి.

**1. కెన్‌సారో వివాన నైజీరియాలోని ఏ సమస్యలపై పోరాటం చేశారు ?**

**VI. సమాచార నైపుణ్యాలు :**

వియత్నాంని వరిని ఎగుమతి చేసే దేశంగా అభివృద్ధి చెయ్యాలని ఫ్రెంచి చాలా ఆసక్తి కనబరిచింది. ఇందుకు అది మూడు ఎత్తుగడలను అనుసరించింది – సాగునీటి సదుపాయాన్ని మెరుగుపరచటం, భూస్వాములను ప్రోత్సహించటం, వరి, రబ్బరు వంటి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కి సహకరించటం. మెకాంగ్ డెల్టా ప్రాంతంలో సాగు విస్తీర్ణాన్ని పెంచటానికి ఫ్రెంచి వాళ్ళు బీడుభూముల నుంచి నీటిని తోడి కాలవల నిర్మాణం చేపట్టారు. ఈ విస్తృత సాగునీటి పనులలో ముఖ్యంగా కాలవల నిర్మాణం చేపట్టారు. ఈ విస్తృత సాగునీటి పనులలో ముఖ్యంగా కాలవలు, కరకట్ట నిర్మాణంలో బలవంతంగా పని చేయించి వాటిని పూర్తి చేశారు. దీని ఫలితంగా వరి ఉత్పత్తి పెరిగి అంతర్జాతీయ మార్కెట్లో దానిని ఎగుమతి చెయ్యటం సాధ్యమయ్యింది. వియత్నాం తన వరి ఉత్పత్తిలో మూడింట రెండు వంతులు ఎగుమతి చేయసాగింది. 1931 నాటికి వియత్నాం ప్రపంచంలో మూడవ అతి పెద్ద బియ్యం ఎగుమతిదారుగా ఎదిగింది. దీనితోపాటు వాణిజ్య సరుకుల రవాణాకోసం, సైనిక కేంద్రాలను తరలించటానికి, మొత్తం ప్రాంతాన్ని తమ అదుపులో పెట్టుకోవడానికి మౌలిక సదుపాయాలను (రోడ్లు, రైలు మార్గాల) అభివృద్ధి చేసారు. వియత్నాం ఉత్తర, దక్షిణ ప్రాంతాలను, చైనాను కలిపే ఇండో–చైనా ఖండాంతర రైలుమార్గాల) అభివృద్ధి చేసారు. వియత్నాం ఉత్తర, దక్షిణ ప్రాంతాలను, చైనాను కలిపే ఇండో–చైనా ఖండాంతర రైలు మార్గ నిర్మాణాలను మొదలుపెట్టారు.

**1. ఫ్రెంచి యొక్క వలస రాజ్యం ఏది?**

**జ.** వియత్నాం

**2. 1931 నాటికి వియత్నాం ప్రపంచంలో ఎన్నవ అతిపెద్ద బియ్యం ఎగుమతిదారుగా ఎదిగింది.**

**జ.** 1931 నాటికి వియత్నాం ప్రపంచంలో మూడవ అతిపెద్ద బియ్యం ఎగుమతి దారుగా ఎదిగింది.

**3. వియత్నాంలో ఏ డెల్టా ప్రాంతంలో సాగు విస్తీర్ణాన్ని పెంచారు ?**


**జ.** వియత్నాం మెకాంగ్ డెల్టా ప్రాంతంలో సాగు విస్తీర్ణాన్ని పెంచారు.

**4. వియత్నాం తన వరి ఉత్పత్తిలో ఎంత భాగం ప్రపంచ దేశాలకు ఎగుమతి చేయసాగింది ?**

**జ.** వియత్నాం తన వరి ఉత్పత్తిలో మూడింట రెండు వంతులు ఎగుమతి చేయసాగింది.

**5. వియత్నాంలో ఏ పంటను అభివృద్ధి చెయ్యటానికి ఫ్రాన్స్ ఆసక్తి కనబరచింది.**

**జ.** వరి.




**పైన ఉన్న ప్రపంచ పటమును చూచి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

1. బ్రిటన్‌కు చెందిన ఆసియా ఖండ వలసలలో ఒక ప్రాంతం (దేశం) పేరు వ్రాయుము ?

జ.

2. ఫ్రాన్స్‌కి చెందిన ఒక ఆఫ్రికావలస ప్రాంతం (దేశం) పేరు వ్రాయుము.

జ.

3. హాలెండ్‌కు చెందిన ఒక ఆసియాఖండం ప్రాంతం (దేశం) పేరు వ్రాయుము.

జ.

4. ఏ దేశానికి వలస పాలిత ప్రాంతంగా లేని ఆసియా ఖండంలోని ఒకదేశం, ఆఫ్రికా ఖండంలోని ఒక దేశాన్ని గుర్తించండి.

జ.

❖❖❖

# 16. భారతదేశానికి జాతీయోద్యమం - దేశ విభజన, స్వాతంత్ర్యం 1939-1947

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** $^{1}/_{2}$ మా

1. బ్రిటిష్ పార్లమెంట్ భారత ప్రభుత్వ చట్టాన్ని ............. సంవత్సరంలో ఆమోదించింది. **(1935)**
2. బ్రిటిష్ వారి విభజించు పాలించు సిద్ధాంతం ప్రకారము భారతదేశంలో ఎవరెవరిని విభజించారు ? **(హిందు-ముస్లింలు)**
3. ............ సంవత్సరం నుండి ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేశారు. **(1909)**
4. "సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ "హమారా" అన్న కవిత రాసిన ఉర్దూ కవి ............ **(మహమ్మద్ ఇక్బాల్)**
5. భారతదేశంలో గల సంస్థానాల సంఖ్య .................. **(550)**
6. 1942లో కాంగ్రెస్‌తో రాజీకోసం బ్రిటన్ పంపిన మంత్రి ............. **(స్టాఫర్ట్ క్రిప్స్)**
7. సుభాష్ చంద్రబోస్ స్థాపించిన సైన్యము ..................... **(భారత జాతీయ సైన్యము)**
8. హిందువులందరికి ఏకంచేసి, సామాజిక జీవితములో సంస్కరణలు తీసుకురావాలని ఆశించిన సంఘాలు .............., ............................. **(హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం)**
9. రష్యా నాజీశక్తులపై ............ లో తిరుగులేని విజయాన్ని సాధించింది. **(స్టాలిన్‌గ్రాడ్)**
10. నౌకాదళ కేంద్రీయ సమ్మె సంఘం నాయకుడు ...................... **(ఎం.ఎస్. ఖాన్)**

**II. క్రింది ప్రశ్నలకు ఒక్కమాటలో సమాధానము వ్రాయుము.** **1 మా.**

**1. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటన్ ప్రధానమంత్రి ఎవరు ?**

**జ.** కన్సర్వేటివ్ పార్టీకి చెందిన విన్‌స్టన్ చర్చిల్

**2. ఎవరి ప్రయోజనాలు కాపాడుటకు ముస్లింలీగ్ పార్టీ ఏర్పడింది?**

**జ.** ఉత్తరప్రదేశ్‌లోని ముస్లిం భూస్వాముల ప్రయోజనాలు కాపాడుట కొరకు.

**3. అక్షరాజ్యాల కూటమిలోగల దేశాలు ఏవి ?**

**జ.** జర్మనీ, జపాన్, ఇటలీ.

**4. క్యాబినెట్ మిషన్‌లో సభ్యులు ఎవరు ?**

**జ.** 1. సర్‌స్టాపర్ట్ క్రిప్స్ 2. ఎ.వి. అలెగ్జాండర్ 3. సెంట్‌సెథిక్ లారెన్స్.

**5. క్విట్ ఇండియా ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది ?**

**జ.** 1942 ఆగస్టులో మహాత్మాగాంధీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు.

**6. "చేయండి లేదా చావండి" అనే నినాదాన్ని ఎవరు ఇచ్చారు ?**

**జ.** 1942లో మహాత్మాగాంధీ ఇచ్చారు.

**7. భారతదేశంలోని స్వదేశీ సంస్థల విలీనం బాధ్యతను ఎవరు చేపట్టారు ?**

**జ.** సర్ధార్ వల్లభాయ్ పటేల్.

**8. ముస్లింలీగు నాయకుడు ఎవరు ?**

**జ.** ఎం.ఎ. జిన్నా.

**9. పాకిస్తాన్ లేదా పాకిస్థాన్‌ను ఎవరు రూపొందించారు ?**

**జ.** కేంబ్రిడ్జిలోని పంజాబీ ముస్లిం అయిన చౌదరి రెహ్మత్ ఆలీ రూపొందించారు.

**10. 1947 ఫిబ్రవరిలో భారతదేశ వైశ్రాయ్‌గా ఎవరి స్థానంలో మౌంట్‌బాటన్ వచ్చాడు ?**

**జ.** వావెల్ స్థానంలో

**11. జాతిపిత మహాత్మాగాంధీపై బుల్లెట్ల వర్షం కురిపించి, చంపింది ఎవరు ?**

**జ.** నాధూరాం గాడ్సే.

**12. 1947 ఆగస్టు 15 నాటికి భారతదేశంలో విలీనం కాని సంస్థానాలు ఏవి ?**

**జ.** కాశ్మీరు, హైదరాబాదు, జునాగడ్‌లు.

**III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.** **2 మా.**

**1. 1935 చట్టం ఇచ్చిన అధికారాలకు భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతా భావం కలిగి వుండాలా?**

**జ.** 1935 చట్టం భారతీయులకు కొన్ని షరతులు పెట్టింది. అవి :

1. ఈ చట్టం ముఖ్య అంశం విదేశీ పరిపాలన కొనసాగింపు.
2. రాజకీయ, ఆర్థిక అధికారాలు బ్రిటీష్ ప్రభుత్వం కిందే ఉన్నాయి.
3. డొమినియన్ ప్రతిపత్తికి, 1935 భారత ప్రభుత్వ చట్టానికి పెద్ద తేడా లేదు.
4. జనాభాలో కొద్దిమందికే ఓటు హక్కు ఇవ్వటం కంటి తుడుపు చర్య.

పై కారణాల వల్ల భారతీయులు బ్రిటీష్ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతాభావం కలిగి ఉండాల్సిన అవసరం లేదు.

**2. భారతీయుల తమ స్వాతంత్ర్య పోరాటాన్ని పక్కన పెట్టి స్వేచ్ఛాయుత ప్రపంచంపై దృష్టి కేంద్రీకరించాల్సినంతగా హిట్లర్ బలం పుంజుకొని మానవాళి స్వేచ్ఛకు ముప్పు కలిగించేవాడా ?** **(A.s. – 4)**

**జ.** 1. హిట్లర్‌ది ప్రపంచ ప్రజల స్వేచ్ఛను హరించే జాత్యహంకార ధోరణి.

2. ఇతనిది పూర్తిగా నియంతృత్వ విధానము (నాజీయిజం)
3. హిట్లర్ బలం పుంజుకొంటే మానవాళి స్వేచ్ఛకు పూర్తిగా ముప్పు కలిగిస్తారు.
4. కానీ, బ్రిటీష్ వారి వలస విధానాన్ని ఎప్పటికైనా నియంత్రించవచ్చు.
5. ఎందుకంటే బ్రిటన్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉంది. హిట్లర్ పుంజుకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేసేవాడు.

**3. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలను కాంగ్రెస్ తీవ్రతరం చేసి ఉన్నట్లయితే ఏమి జరిగి ఉండేది ? ఇది స్వాతంత్ర పోరాటానికి బలం చేకూర్చి వుండేది ?** **(A.s. – 6)**

**జ.** 1. రెండవ ప్రపంచ యుద్ధసమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతీయులు ఎటువంటి పెద్ద ఉద్యమాలు చేపట్టలేదు. ఎందుకనగా యుద్ధ సమయంలో శాంతిభద్రతలు కాపాడటానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రత్యేక అధికారాలు పొందింది.

2. అందువల్ల బ్రిటిష్‌వారు ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ఎవరినైనా వెంటనే జైలుకి పంపించి కోర్టుకు వెళ్ళకుండా కావలసినంత కాలం బంధీగా ఉంచుటకు ప్రత్యేక అధికారాలు పొందింది.

3. వాక్ స్వాతంత్ర్యాన్ని పరిమితం చేసింది. కావున ప్రభుత్వ విధానాలపై విమర్శించుటకు వీలు లేకుండా పోయింది.

4. అందువల్ల కాంగ్రెస్ కేవలం వ్యక్తిగత సత్యాగ్రహాలను మాత్రమే నిర్వహించింది. పూర్తిస్థాయిలో నిరసనలు ఏవీ జరగలేదు. అందువల్ల ఇది స్వాతంత్ర్య పోరాటానికి అంతబలం చేకూర్చలేదు.

**4. భారత సైనికులు భారత జాతీయసైన్యంలో ఎందుకు చేరారు ?** **(A.s. – 1)**

**జ.** 1. భారతీయ సైనికులు మొదట్లో తమ వలస పాలకులు, ఎదురు తిరగలేక బ్రిటన్ దేశపు శత్రువైన జపాన్‌పై పోరాడారు. వలస పాలకుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించవలసి వచ్చింది.

2. అయితే బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడాలంటే ముందు తమకు స్వాతంత్ర్యం అవసరమని భావించారు.

3. అందువల్ల జపాన్ మద్దతు పొందిన భారతీయ సైన్యం నాయకుడు "సుభాష్ చంద్రబోస్ యొక్క సైన్యంలో చేరారు.

**IV. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **4 మా.**

**1. యూదులు, ఇతర సమూహాల పట్ల జర్మనీ దారుణంగా వ్యవహరించిన నేపథ్యంలో జర్మనీకి గాని, జపాపుకు గాని మద్దతు ఇవ్వడం నైతికంగా సరైనదేనా ?** **(A.s – 4)**

**జ.** 1. జర్మనీలోని 'నాజీ' జాతి విపరీత జాత్యహంకారంతో ప్రపంచంలోని ఇతర జాతులను తక్కువగా చూసింది.

2. నాజీలు తమ దేశంలోని యూదులను అనేకమందిని చీకటి గదుల్లో బంధించి, హింసించి క్రూరంగా చంపడం జరిగింది. అంతేగాక సామ్రాజ్యవాద ధోరణితో ప్రపంచ దేశాలను ఆక్రమించింది.

3. జపాన్ ఆసియా ఖండంలో చిన్న దేశం అయినప్పటికీ ఐరోపా దేశాలతో పోటీపడుతూ వలసలను స్థాపించడానికి తీవ్రప్రయత్నాలు చేసింది.

4. పై కారణాల దృష్ట్యా జర్మనీకి గాని, జపానుకు గాని మద్దతు ఇవ్వటం నైతికంగా సరైనది కాదు.

**2. కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది. చర్చించండి.** **(A.s – 4)**

**జ.** 1. బ్రిటిష్ పాలకులు భారతదేశం నుండి వెళ్ళిపోతుండంతో 550 సంస్థానాలు భారతదేశంలో విలీనమవుతాయో, పాకిస్తాన్‌లో విలీనమవుతాయో, లేక స్వతంత్రంగా ఉంటాయో నిర్ణయించుకోమని ఈ సంస్థానాలను కోరారు.

2. ఇది దేశ సమైక్యతకు సవాలే. చాలా సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి ఇష్టపడలేదు. వీటిలో కాశ్మీరు, హైదరాబాద్, జునాగడ్‌లు భారతదేశంలో విలీనం కావడానికి వ్యతిరేకత చూపాయి.

3. అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశంలో విలీనం కావలసిన ఆవశ్యకత గురించి రాచరిక కుటుంబాలలో చర్యలు మొదలుపెట్టి, వాళ్ళు తమంతట తాము విలీనం కాపపోతే ఆ ప్రక్రియను పూర్తి చెయ్యటానికి సైన్యాన్ని పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నాడు.

4. 1947 ఆగస్టు 15 నాటికి కాశ్మీరు, హైదరాబాద్, జునాగఢ్‌లు తప్పించి మిగిలిన సంస్థానాలన్నీ భారతదేశంలో విలీన ఒప్పంద పత్రంపై సంతకం చేశాయి.

5. భారతదేశంలో వివిధ సంస్థానాల విలీన ప్రక్రియ 1949 నాటికి దాదాపుగా పూర్తయింది.

**3. బ్రిటిష్ వలస పాలకులు తమ విభజించి, పాలించు అన్న విధానాన్ని భారతదేశంలో ఏ విధంగా అమలు చేశారు. నైజీరియాలో అవలంబించిన విధానానికి, దీనికి మధ్య పోలికలు, తేడాలు ఏమిటి ? (A.s – 1 & 3)**

జ. 1. బ్రిటిష్ పాలకులు తమ విభజించి, పాలించు అన్న విధానాన్ని భారతదేశంలో ఈ విధంగా అమలు చేశారు.

A. మతప్రాతిపదికగా 1905లో బెంగాల్‌ను విభజించుట.

B. 1909 భారత ప్రభుత్వ చట్టము ద్వారా భారతదేశాన్ని రాజకీయ విభాగాలుగా విభజించుట.

C. ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాల ఏర్పాటు.

D. అతివాదులకు వ్యతిరేకంగా మితవాదులను ప్రోత్సహించారు.

2. నైజీరియాలో కూడా భారతదేశంలో అవలంబించినట్టుగా జాతి వివక్ష, ప్రజల మధ్య విభేదాలు తీసుకువచ్చేలా పోటీతత్వాన్ని రెచ్చగొట్టడం తద్వారా దేశాన్ని విభజించి పాలించటం జరిగింది.

3. భారతదేశాన్ని మతప్రాతిపదికగా భారతదేశం, పాకిస్తాన్‌లుగా విడదీయగా, నైజీరియాలో మూడు ప్రధాన ప్రాంతాల స్వయంప్రతిపత్తిని గుర్తిస్తూ సంక్లిష్ట సమాఖ్య నెలకొల్పారు.

4. 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం పొందిన భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశంగా అవతరించింది. 1-10-1963న నైజీరియా స్వాతంత్ర్యం పొందినప్పటికీ ప్రజాస్వామిక, న్యాయపూరిత సమతుల్యం సాధించలేకపోవుట వల్ల కొద్ది కాలంలోనే పౌరయుద్ధం చెలరేగి సైనిక పాలన ఏర్పడింది.

**4. స్వాతంత్ర్య పోరాట చివరి సంవత్సరాలలో కార్మికులను, రైతాంగాన్ని ఏ విధంగా సమీకరించారు ? (A.s – 6)**

జ. 1. భారతీయ కార్మిక రంగంలో అక్షరాస్యత తక్కువగా ఉండటం వల్ల వీరిలో చైతన్యం చాలా ఆలస్యంగా ప్రారంభమైందని చెప్పవచ్చు.

2. స్వాతంత్ర్య పోరాట చివరి సంవత్సరాలలో కార్మికులను, రైతులను భారత కమ్యూనిస్టు పార్టీ A.I.T.U.C. చేత సమీకరించటం జరిగింది.

3. కార్మికుల యొక్క పనిగంటలు, వేతనాలలో సంస్కరణలు తీసుకురావటం కొరకు అనేక కార్మిక సంఘాలు, ఫెడరేషన్‌లు ఆవిర్భవించాయి.

4. భారత కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలు కార్మిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న దాని ఫలితంగా వివిధ చట్టాలు అమలులోకి వచ్చి కార్మికుల పని పరిస్థితులు మెరుగయ్యాయి.

5. బీహార్ రైతులలో "చంపారన్" సత్యాగ్రహం చైతన్యాన్ని కలిగించగా "ఖేరా" కరువుకు సంబంధించి గాంధీజీ సత్యాగ్రహం చేయటం వల్ల రైతులకు రక్షణ కలిగించింది.

6. ప్రముఖ రైతు నాయకుడు ఆచార్య యన్.జి.రంగా 1923 సం॥లో "రైతుల సమాఖ్యను" ఏర్పాటు చేయటం వల్ల రైతు పోరాటాలు, ఆందోళనలు ఉధృతమయ్యాయి.

**V. పాఠ్యాంశాన్ని (ఇచ్చిన) చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించుట :**

1937 ఎన్నికలలో మొత్తం ముస్లిం ఓట్లలో 4.4 శాతం మాత్రమే ముస్లిం లీగుకి వచ్చాయి. యునైటెడ్ ప్రావిన్సస్, బాంబే, మద్రాసులో ముస్లిం లీగుకి కొంత ఆదరణ లభించింది. పది సంవత్సరాల తరువాత పాకిస్తాన్‌గా ఏర్పడిన మూడు రాష్ట్రాలలో, అంటే బెంగాల్, నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్ (ఎన్ డబ్ల్యు ఎఫ్ పి), పంజాబ్‌లలో అది చాలా బలహీనంగా ఉంది. సింద్‌లో కూడా అది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఆ తరువాత పది సంవత్సరాలలో పరిస్థితి మారిపోయింది. 1946లో తిరిగి రాష్ట్ర, కేంద్ర సభలకు ఎన్నికలు జరిగినప్పుడు ముస్లిం నియోజకవర్గాలలో ముస్లింలీగు విజయభేరి మోగించింది.

**1. 1937–1947 మధ్య ముస్లిం ఆలోచనలు ఎందుకు మారాయి ? వ్యాఖ్యానించుము.**

**VI. సమాచార నైపుణ్యాలు :**

ఈ సమస్యలతో కాంగ్రెస్ సతమతమై పోయింది. అనేక మంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్‌ని, ముస్సోలిని, ఫాసిజాన్ని వ్యతిరేకించారు. ఇతర స్వతంత్ర దేశాలను జయించటానికి ప్రయత్నిస్తున్న ఫాసిస్టు శక్తులను ఎదుర్కోవాలన్న కృతనిశ్చయంతో వాళ్లు ఉన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం (కనీసం మాట అయినా) ఇవ్వకుండా ఫాసిస్టులపై తమ పోరాటంలో భారతదేశం మద్దతు ఇవ్వాలని కోరుకోవటంలో అవలంభిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను బ్రిటీష్ ప్రభుత్వం గుర్తిస్తుందని కాంగ్రెస్ ఆశించింది.

బ్రిటీష్‌వారు దీనిని గుర్తించారు. కానీ తాము నిర్మించిన సామ్రాజ్యాన్ని వదులుకోవటం వాళ్లకి చాలా కష్టంగా అనిపించింది. బ్రిటన్‌లో వివిధ రాజకీయ పార్టీలు ఉన్నాయి. యుద్ధ సమయంలో కన్సర్వేటివ్ పార్టీకి చెందిన విన్‌స్టన్ చర్చిల్ ప్రధానమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వ ఉండేది. సాధ్యమైనంతకాలం తమ సామ్రాజ్యాన్ని నిలుపుకోవాలని కన్సర్వేటివ్‌లు ప్రయత్నించారు. కన్సర్వేటివ్‌లతో పోలిస్తే భారతీయులు స్వాతంత్ర్యం పొందటానికి లేబర్ పార్టీ ఎక్కువ సముఖంగా ఉంది.

**1. ఫాసిజం అనగానేమి ?**

**జ.** నియంతృత్వము

**2. పాసిజాన్ని ప్రోత్సహించిన వారు ఎవరు ?**

**జ.** ముస్సోలిని

**3. బ్రిటన్‌లో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు ఏవి ?**

**జ.** కన్సర్వేటివ్ పార్టీ, లేబర్ పార్టీ.

**4. విన్‌స్టంట్ చర్చిల్ ఏ పార్టీకి చెందినవారు ?**

**జ.** కన్సర్‌వేటివ్ పార్టీ

**5. భారత స్వాతంత్ర్యం పట్ల లేబర్‌పార్టీకి గల ఆలోచన ఏమి ?**

**జ.** భారతీయులకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి సుముఖంగా ఉంది.

❖❖❖

# 17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** $^1/_2$ మా

1. 1959లో మొదటిసారి ఎన్నికలు జరిగినపుడు నేపాల్ రాజు................ **(మహేంద్ర)**
2. ............... సం॥ములో నేపాల్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. **(1991)**
3. ............... సం॥ రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి. **(1946)**
4. రాజ్యాంగము ఆమోదించిన సం॥మ ................. **(1949, నవంబర్ 26)**
5. భారతదేశంలో ............. పౌరసత్వం ఉంది. **(ఏక)**
6. ప్రస్తుత మన రాజ్యాంగంలో ................ షెడ్యూళ్ళు ............ నిబంధనలు వున్నాయి. **(12 షెడ్యూళ్ళు, 444 నిబంధనలు)**
7. ............... సవరణ ద్వారా ప్రవేశికలో సామ్యవాద, లౌకికపదాలు చేర్చారు. **(42వ సవరణ 1976 సం॥)**
8. ............... రాజ్యాంగానికి రక్షణ కర్త. **(సుప్రీంకోర్టు)**
9. ముసాయిదా సంఘంలో సభ్యులు ........................ **(7 మంది సభ్యులు)**
10. ప్రాథమిక హక్కులు ................... రాజ్యాంగము నుండి గ్రహించారు. **(ఆస్ట్రేలియా రాజ్యాంగం)**
11. ................ సం॥ము కేబినెట్ మిషన్ ఏర్పడింది. **(1946)**
12. రాజ్యాంగ సంఘములో స్త్రీల సంఖ్య ...................... **(9 మంది)**

**ఈక్రింది వాటిని జతపరచుము.**

**1.**

| A | | B |
|---|---|---|
| i) నేపాల్ రాజరికం రద్దు | ( ) | a) 1976 సం॥ |
| ii) భారత ప్రభుత్వ చట్టం | ( ) | b) 1950 |
| iii) 42వ రాజ్యంగ సవరణ | ( ) | c) ప్రజలందరూ ఓర్పు, సహనంతో ఐక్యంగా ఉండాలని నెహ్రూ అన్నారు |
| iv) రాజ్యాంగం అమలులోకి వచ్చిన సంవత్సరము | ( ) | d) 1935 సం॥ |
| v) సమాఖ్య రాజ్య లక్షణం | ( ) | e) 2007 సం॥ |
| vi) 1950 జనవరి 26 వార్తపత్రిక | ( ) | f) అధికార విభజన |

**జవాబులు**

1. e d a b f c

## ఒక మార్కు ప్రశ్నలు

**1. స్వేచ్ఛ మనకు రాజ్యాంగం ప్రసాదించిన ఒక వరం అంటారు. ఇలా భారత రాజ్యాంగము ప్రవేశికలు పొందుపరచిన మౌళిక ఆదర్శాలను వ్రాయండి.**

**జ.** భారత రాజ్యాంగ ప్రవేవికలో భారతదేశం "సర్వసత్తాక, సామ్యవాద, గణతంత్ర, లౌకిక రాజ్యంగా చెప్పడం జరిగింది.

**2. రాజ్యాంగములో ఆదేశ సూత్రాలు ఎక్కడ ఉన్నాయి ?**

**జ.** రాజ్యాంగములో నాలుగవ భాగంలో ఆదేశసూత్రాలు ఉన్నాయి.

**3. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక మార్పుకు దోహదం చేసే ఏదైనా ఒక అంశాన్ని పేర్కొనండి.**

**జ.** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు శాసనసభ రిజర్వేషన్లు మరియు ప్రభుత్వరంగం ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించటం.

**4. సంక్షేమ రాజ్యం అనగానేమి ?**

**జ.** ప్రజలు సంక్షేమం కోసం ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, మహిళా, శిశు సంరక్షణ, సామాజిక భద్రతలను చేపట్టే రాజ్యాలను సంక్షేమ రాజ్యాలు అంటారు.

**5. అధికార కేంద్రీకరణ అనగానేమి ?**

**జ.** రాజ్యానికి సంబంధించిన అధికారాలన్నీ ఒకే చోట కేంద్రీకరింపబడి ఉండటాన్ని అధికార కేంద్రీకరణ అంటారు.

**ఉదా :** ఏకకేంద్ర ప్రభుత్వం.

**6. గణతంత్ర లేదా రిపబ్లిక్‌ను వివరింపుము.**

**జ.** ఏ దేశంలో అయితే దేశాధిపతిగా వంశపారంపర్యంగా కాకుండా ప్రజలచేత ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని ఎన్నుకోబడతారో దానిని గణతంత్ర లేదా రిపబ్లిక్ అంటారు. **ఉదా :** భారతదేశం.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. "భారతదేశ ప్రజలమైన మేము....." అన్న పదాలతో భారత రాజ్యాంగం మొదలవుతుంది. భారత ప్రజలందరికి ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకోవటం సమర్థనీయమేనా ?**

**జ.** సమర్థనీయమే, ఎందుకనగా, "భారత ప్రజలమైన మేము" అనే భావన రాజ్యాంగానికి ప్రజలే ఆధారమని తెలుపుతుంది. రాజ్యాంగాన్ని "చర్చించి శాసనం చేసుకొని, మాకు మేము "సమర్పించుకుంటున్నాము అనే భావన రాజ్యాంగ పరిషత్తు ప్రజలకు ప్రాతినిద్యం వహించిందని తెలియజేస్తుంది.

**2. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఏఏ మౌలిక ఆదర్శాలు పొందుపరచబడ్డాయి ?**

**జ.** **1. న్యాయం :** పౌరులందరికీ సాంఘీక, రాజకీయ, ఆర్థిక న్యాయం అందించడం.

**2. స్వేచ్ఛ :** ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలు స్వేచ్ఛ అందిచడం.

**3. సమానత్వం :** అంతస్తులలో, అవకాశాలలో, సంపదలో సమానత్వం అందించడం.

**4. సౌభ్రాతృత్వం :** పౌరులందరిలో సోదరభావం పెంపొందించడం.

**3. "కేశవానంద భారతి" కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఏమిటి ?**

**జ.** 1) దేశ మనుగడ కొన్ని మౌలిక సూత్రాలపై ఆధారపడి ఉంటుందని వాదించింది.

2) భారత రాజ్యాంగంలోని కొన్ని అంశాలు ఎట్టి పరిస్థితులలోను సవరించడానికి వీలులేదని ఈ కేసులు వాదించారు.

**ఉదా :** ప్రాథమిక హక్కులు.

**4. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం అనగానేమి ?**

**జ.** పార్లమెంటుచే సృష్టించబడి మంత్రిమండలి తన చర్యలకు, రాజకీయ విధానాలకు ప్రత్యక్షంగా, చట్టబద్ధంగా శాసనసభకు బాధ్యత వహిస్తుందో ఆ ప్రభుత్వ విధానమే పార్లమెంటరీ తరహా వ్యవస్థ అంటారు.

**ఉదా :** బ్రిటన్,భారతదేశం

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. రాజ్యాంగ సభను సార్వత్రిక వయోజన ఓటు హక్కుతో ఎన్నుకుని ఉంటే రాజ్యాంగాన్ని రూపొందిచటంలో అది ఎటువంటి ప్రభావాన్ని చూపించి ఉండేది?**

**జ.** 1. రాజ్యాంగ సభకు రాష్ట్రాలకు, రాజసంస్థలకు, జనాభా ప్రాతిపదిక మీద ప్రాతినిధ్యం కల్పించారు.

2. అనేక రంగాలలో ప్రజ్ఞ కలవారు రాజ్యాంగ సభకు ఎన్నికైనారు.

3. అల్ప సంఖ్యా వర్గాలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల నుండి కూడా ఎన్నుకొన్నారు.

4. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరగకుండా దేశ ప్రజలందరికి అవకాశము కల్పించారు.

5. వయోజన ఓటు హక్కు ద్వారా సభ్యులను ఎన్నుకునేటట్టయితే ప్రజ్ఞ గలవారు చైతన్యవంతులు ఎన్నిక కాకపోవచ్చు.

6. అందరికీ యోగ్యమైన రాజ్యాంగం తయారై ఉండేది కాదు.

**2. భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల గురించి చిన్న వ్యాసం వ్రాయుము.**

**జ. భారత రాఅజ్యంగంలోని మౌలిక సూత్రాలు :**

**1. సార్వభౌమత్వం :** భారతదేశం అంతర్గతంగా, బాహ్యంగా, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కలిగి ఉంది.

**2. సామ్యవాదం :** దేశం ఆర్థిక అసమానతలు తగ్గించి సమసమాజాన్ని స్థాపించడం.

**3. పార్లమెంటరీ, ప్రజాస్వామ్య విధానం :** శాసన, కార్యనిర్వాహక శాఖల అధికారాలు సమన్వయంపై ఆధారపడి ప్రభుత్వం ఉంటే అది పార్లమెంటరీ విధానం. ప్రజలచేత, ప్రజల కొరకు నడిచే ప్రభుత్వం ప్రజాస్వామ్యం.

**4. సమాఖ్య విధానం :** ప్రభుత్వ అధికారాలు కేంద్ర, రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా పంపిణీ అయిన ప్రభుత్వ విధానమే సమాఖ్య ప్రభుత్వం.

**5. న్యాయం :** రాజ్యాంగము పౌరులందరికీ రాజకీయ న్యాయం, ఆర్థిక న్యాయం, సాంఘిక న్యాయం వంటి న్యాయాలను అందిస్తుంది.

**6. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం :** ప్రతి పౌరునికి ఆలోచన స్వేచ్ఛ, భావ ప్రకటన స్వేచ్ఛ, మత స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించింది.

**7. సమానత్వం :** ప్రతి వ్యక్తి తన్ను తాను అభివృద్ధి చేసుకొనుట రాజ్యాంగ అవకాశం కల్పించింది.

**8. సంక్షేమరాజ్యం :** ప్రజల సంక్షేమానికి అవసరమైన చట్టాలను చేయడానికి రాజ్యాంగం అవకాశము కల్పించింది.

❖❖❖

# 18. స్వతంత్ర భారతదేశం (మొదటి ముప్ఫై సం॥ - 1947-1977)

**1. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో సామాజిక – ఆర్థిక మార్పు తీసుకురావటానికి ఏ చర్యలు చేపట్టారు ?**

జ. 1. భారత రాజ్యాంగము దేశంలోని ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం అందించబడుతుందని పేర్కొంది.

2. ఆధునిక బారతదేశ ముఖ్య లక్ష్యం సామాజిక, ఆర్థిక సమానతను సాధించటం.

3. దీనికి అనుగుణంగా 1950వ సంవత్సరంలో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

4. ప్రణాళిక అభివృద్ధిని సామాజిక ఆర్థిక సమస్యలు పరిష్కరించగలమని నెహ్రూ భావించాడు.

5. నెహ్రూ మూడు ప్రధాన అంశాలపై మొగ్గు చూపించాడు. అవి :

1. భూ సంస్కరణలు 2. వ్యవసాయ సహకార సంఘాలు 3. స్థానిక స్వపరిపాలన

**2. ఒక పార్టీ ఆధిపత్యం అటే ఏం అర్థం చేసుకున్నారు ? అది ఎన్నికలలో మాత్రమే ఆధిపత్యం లేక సిద్ధాంత భావజాలంలో కూడా ఆధిపత్యమా ? మీ కారణాలను పేర్కొంటూ చర్చించండి.**

జ. 1. స్వతంత్ర భారతదేశంలో జరిగిన 1952, 1957 మరియు 1962 సార్వత్రిక ఎన్నికలలో భారతజాతీయ కాంగ్రెస్ అఖండ విజయాలు సాధించింది.

2. భారతదేశానికి జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రధాని అయ్యాడు.

3. కాంగ్రెస్ 70% పైగా స్థానాలను గెలుచుకోగా, ఇతర పార్టీలకు ఏ ఒక్కదానికి 11% మంచి ఓట్లు రాలేదు.

4. ఇతర ఏ పార్టీ కూడా కాంగ్రెస్‌కు సమీపంలో లేదు.

5. కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాలలో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

6. ఇతర రాజకీయ పార్టీలు క్రమేపి బలం పుంజుకొని రెండు దశాబ్దాల కాలంలో అధికారికి పోటీదారిగా ఎదిగాయి.

**3. 1967 ఎన్నికల తరువాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి?**

జ. 1. భారతదేశ చరిత్రలో 1967 ఎన్నికలు చాలా ముఖ్యమైనవి.

2. ఎన్నికలను ప్రజలు చాలా ముఖ్యంగా కీలకంగా పరిగణిస్తున్నారని, వాటికి తమదైన ఉనికి ఉందని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

3. ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల వల్ల లాభపడినవారు, నష్టపడినవారు ఉండటంలో రాజకీయపోటీ తీరులో కూడా మార్పు వచ్చింది.

4. కాంగ్రెస్ పార్టీ బీహార్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, మద్రాస్, కేరళ శాసన సభలలో కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది.

5. దేశంలో ప్రజాస్వామ్యం బలంగా ఉందని ఇది సూచిస్తుంది. పోటీతో కూడిన బహుళ పార్టీ వ్యవస్థ వైపుకి దేశం పయనిస్తోంది.

6. కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైన రాష్ట్రాలలో తమిళనాడు, కేరళ ఉన్నాయి. తమిళనాడులో డి.ఎం.కె. ఘనవిజయం సాధించింది.

7. సంఘటితంగా నిర్వహించే ప్రాంతీయ ఉద్యమాలు ఆధిపత్యం పార్టీకి సవాలుగా ఉండగలవని ఇది తెలియజేసింది.

**4. ఇందిరాగాంధీ తీసుకున్న ఏ చర్యలను నూతన పంథా వైపు మళ్ళించటంగా పేర్కొన్నారు ? అందుకు ముందు దశాబ్దాల విధానాలతో పోలిస్తే ఇవి ఏ విధంగా భిన్నమైనవి ? ఆర్థికశాస్త్ర అధ్యాయాల ఆధారంగా ప్రస్తుతత విధానాలకు వాటికీ తేడా ఏమిటో పేర్కొనండి.**

జ. 1. 1967 ఎన్నికల తరువాత వామపక్ష పంథావైపు తీవ్ర మొగ్గు చూపటం ద్వారా బయటినుండి, పార్టీలోపలి నుండి వస్తున్న సవాళ్ళను ఇందిరాగాంధీ ఎదుర్కొంది.

2. పేదాలు, అట్టడుగు ప్రజలతో తాను, తమ పార్టీ మమేకం కావటం ద్వారా పార్టీకి కొత్త సామాజిక మద్దతును కూడటట్టడానికి ఆమె ప్రయత్నించింది. ఇది రెండు వైపులా పదునున్న ఆయుధం.

3. సామాజిక, ఆర్థిక ప్రగతికి సంబంధించిన వాగ్దానాలు ఇంకా నెరవేరలేదు.

4. దేశంలో ఉన్న పేదరికాన్ని తొలగించటానికి పంచవర్ష ప్రణాళికలను బలోపేతం చేసింది.

5. నాల్గవ, ఐదవ, ఆరవ పంచవర్ష ప్రణాళికలలో పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యతనివ్వటం జరిగింది.

**5. సామాజిక సమానత్వాన్ని సాధించామని మీరు అనుకుంటున్నారా ? సామాజిక సమానత్వాన్ని అసమానత్వాన్ని సూచించే మీకు ఎదురైన ఉదాహరణలను పేర్కొనండి.**

జ. 1. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అభిప్రాయం ప్రకారం రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది. కానీ సామాజిక, ఆర్థిక అంశాల్లో అసమానత్వం ఉంటుంది.

2. ఈ సామాజిక అసమానత్వాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించాలని అంబేద్కర్ భావించారు.

3. సామాజిక అసమానత్వానికి ప్రధాన కారణం 'కులం' దీనిని మనం విద్య మరియు అక్షరాస్యతతో భవిష్యత్‌లో సమాజం నుండి తొలగించవచ్చు.

4. అదేవిధంగా భారతదేశ సాంప్రదాయక సమాజంలో పురుషులు, స్త్రీల మధ్య కొన్ని అసమానతలు కనపడతాయి. దీనిని మనం 'లింగ వివక్ష'గా పేర్కొనవచ్చు.

5. నేను నివసించే గ్రామంలో పెద్ద కులాల వారు చిన్న కులాల వారిని వివక్షగా చూస్తారు. కాని నేను చదువుకుంటున్న పట్టణంలోని కాలేజీహాస్టల్‌లో అందరు కలిసిమెలసి ఉండి ఎటువంటి వివక్ష లేకుండా ఉన్నాము.

**6. ఎన్నికలను, ప్రత్యేకించి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవటాన్ని నిరక్షరాస్యత ఎలా ప్రభావితం చేస్తుంది? ఈ సమస్యను ఎలా పరిష్కరించవచ్చు ?**

జ. 1. సామాజిక కోణాల కారణంగా భారతదేశంలో మొదటి సార్వత్రిక ఎన్నికలు నిర్వహించటం కష్టమైనాయి. ఎందుకంటే జనాభాలో అధిక భాగానికి చదవటం, వ్రాయటం రాదు.

2. నిరక్షరాస్యతా సమస్యను అధిగమించటానికి ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలు అభ్యర్థులను సూచించేలా రోజువారి జీవితం నుంచి కొన్ని గుర్తులను ఉపయోగించాలనే వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చింది. ఈ పద్ధతి ఇప్పటికీ అమలులో ఉంది.

3. ఇప్పటికీ దేశంలోని కొన్ని ప్రాంతాలలో మహిళలు వాళ్ళ తండ్రి లేదా భర్త ద్వారా గుర్తించబడుతున్నారు.

4. గ్రామీణ ప్రాంతాలలో సైతం చదువురాని స్త్రీలు, పురుషులు ఓటు వేయడానికి వేరువారిపై ఆధారపడుతున్నారు. స్వార్థపరులైన కొంతమంది దీనిని తమకు అనుకూలంగా మలచుకుంటూ లాభాన్ని పొందుతున్నారు. కేవలం అక్షరాస్యతతోనే మనం దీనిని నివారించగలం.

**7. మహిళలలో అక్షరాస్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వాళ్ళకు ఓటు హక్కు కల్పించకుండా ఉంటే అది మన విధానాలను ఎలా ప్రభావితం చేసి ఉండేది ?**

**జ.** 1. భారతదేశంలోని 2011 జనాభా లెక్కల ప్రకారం పురుషుల అక్షరాస్యతా శాతం 82.14% ఉండగా స్త్రీలు అక్షరాస్యతా శాతం 65.46గా ఉంది. ఇది పురుషుల అక్షరాస్యతతో పోలిస్తే చాలా తక్కువ.

2. అక్షరాస్యతను ఆధారంగా చేసుకొని స్త్రీలకు ఓటు హక్కు కల్పించటానికి నిరాకరిస్తే అది దేశ విధానాలను ప్రభావితం చేస్తుంది.

3. దేశంలో సగం జనాభా మహిళలే. అందువల్ల ప్రజాస్వామ్యంలో వీరి భాగస్వామ్యం తప్పనిసరి.

4. వీరిని నిర్లక్ష్యం చేయరాదు. వీరిని కూడా రాజకీయాలలోకి ఆహ్వానించి కొన్ని సీట్లు రిజర్వు చేయడం ద్వారా ప్రోత్సహించాలి.

**8. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడి ఉండకపోతే దేశ ఐక్యతకు మరింత మేలు జరిగి ఉండేదా ?**

**జ.** 1. 1953 ఆగస్టులో పునఃవ్యవస్థీకరణ సంఘాన్ని (ఎస్.ఆర్.సి) వేశారు. దీంట్లో ఫజల్ ఆలి, కె.ఎం. ఫణిక్కర్ హృదయనాథ్ కుంజ్రులు సభ్యులుగా ఉన్నారు.

2. ఈ సంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా 1956వ సంవత్సరంలో పార్లమెంటు రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించి దాని ఆధారంగా 14 రాష్ట్రాలు 6 కేంద్రపాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసింది.

3. ఈ రాష్ట్రాలన్నీ భాషా ప్రాతిపదికను ఏర్పాటు చేయబడ్డాయి. అయితే భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేసేటప్పుడు గోండి, సంథాలి లేదా బరావన్ వంటి గిరిజన భాషలను పరిగణనలోకి తీసుకోలేదు.

4. ఆ సమయంలో భాషాప్రయుక్త రాష్ట్రాల వల్ల దేశ సమగ్రత దెబ్బతింటుందేమోనని భావించారు. కాని ఇప్పుడు చూసుకుంటే భాషాప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటు చేయటం వల్ల భారతదేశం బలపడటానికి దోహదపడింది.

**1. ఐక్యత సాధించే అంశంగానో లేక విభజించే దానిగానో భారతదేశ రాజకీయాలలో భాష కేంద్ర బిందువుగా అనేకసార్లు తెరమీదకు వచ్చింది. ఈ ఘటనను గుర్తించి వాటిని వివరించండి.**

**జ.** 1. స్వతంత్ర భారతదేశంలో కేంద్రానికి రాష్ట్రాల నుండి ఎదురైన ముఖ్య సమస్య భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు చేయాలనే డిమాండ్.

2. ఈ డిమాండ్ ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలు నుండి ఉద్భవించింది.

3. అయితే జాతీయ నాయకులు భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను పునఃవ్యవస్థీకరిస్తే దేశం ముక్కలుగా కావటానికి దారి తీస్తుందని భయపడసాగారు.

4. తెలుగు మాట్లాడే ప్రజలు అన్నింటికంటే తీవ్ర ఉద్యమాన్ని చేపట్టారు.

5. భాషా ప్రాతిపదిక ఉద్యమాన్ని బలపరచిని పార్టీలు ఎక్కువ స్థానాలను గెలుచుకున్నాయి.

6. భాషాప్రాతిపదిక రాష్ట్రాలకు జవహర్‌లాల్ నెహ్రూ వ్యతిరేకం కాదు. అయితే అందుకు ఇది తగిన సమయం కాదని భావించాడు.

7. ప్రత్యేక తెలుగురాష్ట్రం కోరుతూ నిరాహారదీక్ష చేస్తున్న పొట్టి శ్రీరాములు చనిపోవటంతో తెలుగు రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.

8. 1956వ సంవత్సరంలో పార్లమెంట్ రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది.

**2. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏ విధంగా వెనక్కి తీసకుపోయింది ?**

జ. 1. శాంతిని కాపాడే పేరుతో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్న ఉద్యమాలకు స్పందిస్తూ పౌరహక్కులకు భంగం కలిగేలా ప్రభుత్వం అనేక తీవ్రమైన చట్టాలను చేసింది.

2. ప్రభుత్వాన్ని తనకు వ్యక్తిగతంగా ప్రధానమంత్రి మలుచుకోంటోందని కూడా ప్రతిపక్షాలు విమర్శించాయి.

3. ఈ పరిస్థితులలో 1971 ఎన్నికలలో ప్రజా ప్రతినిధుల చట్టంలోని కొన్ని అంశాలన అతిక్రమించిందంటూ లోక్‌సభకు ఇందిరాగాంధీ ఎన్నికలను అలహాబాదు కోర్టు రద్దు చేసింది. అయితే ఆమె సుప్రీంకోర్టు నుండి నిలుపుదల ఆదేశాలు తెచ్చుకుంది.

4. కొన్ని రోజుల తరువాత జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం మరింత తీవ్రతరం కావడంతో ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించింది.

5. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శాంతిభద్రతలు నెలకొల్పడానికి దేశ సమగ్రతను కాపాడటానికి, సామాజిక, ఆర్థిక మార్పులను కొనసాగించటానికి అది అవసరమయ్యిందని ప్రభుత్వం సమర్థించుకుంది.

6. దీనివల్ల ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. దేశంలో శాంతిభద్రతలకు అవసరమంటూ ప్రభుత్వం అనేక అనిచివేత చర్యలకు పాల్పడింది. అనేక ప్రాథమిక హక్కులు నిలిపివేశారు. ఏ కారణం లేకుండా అరెస్టు చెయ్యటం, హింసించటం, పౌర హక్కులకు భంగం కలిగించటం వంటి అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి.

7. ఈ కాలంలో దేశ సమైక్యతను బలపరచటం, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని న్యాయస్థానాల నుండి కాపాడటం వంటి వాటికోసం రాజ్యాంగం 42వ సవరణ చేసినప్పటికీ వాస్తవంలో దీనివల్ల దేశ ప్రజాస్వామ్యం బలహీనపడింది.

**3. భారతదేశంలో చేపట్టిన భూసంస్కరణలను చైనాలోని, వియత్నాంలోనూ చేపట్టిన వాటితో పోల్చండి.**

జ.

| భారతదేశం | చైనా | వియత్నాం |
|---|---|---|
| భారతదేశంలో నెహ్రూ మూడు రకాల భూసంస్కరణలు ప్రతిపాదించెను. | 1946వ సంవత్సరంలో చైనా కమ్యూనిస్టు పార్టీ భూసంస్కరణలను చైనా రిపబ్లిక్ కావటానికి మూడు సంవత్సరాల ముందు చేపట్టింది. | రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన నాలుగు సంవత్సరాల తరువాత భూసస్కరణలు ఉత్తర వియత్నాంలో చేపట్టారు. |
| 1. జమిందారీ విధానాలు రద్దు<br>2. రక్షిత కౌలు చట్టాలు<br>3. భూపరిమితికి విధానాలు | భూస్వాములకు చెందిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేదలకు పంచింది. | రెండు మిలియన్ల పేదరైతులను భూస్వాముల స్వాధీనం చేసుకున్న భూమిని పంచారు. |

| | | |
|---|---|---|
| భూసంస్కరణల చిత్తశుద్ధితో అమలు కాలేదు. | భూసంస్కరణలు చిత్తశుద్ధితో అమలు జరిపారు. | భూసంస్కరణలు చిత్తశుద్ధితో అమలు జరిపారు. |
| జమిందారీ విధానము రద్దు అయినది. కానీ భూమి లేని నిరుపేదలకు భూమిని సక్రమంగా పంచలేదు. | ఎక్కువమంది భూస్వాములను హతమార్చడం జరిగింది. | భూమిలేని నిరుపేదలకు భూమిని పంచడం క్రమబద్ధంగా కొనసాగుతూనే ఉన్నది. |

**4.** "ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోరుతూ నిరాహారదీక్ష చేస్తున్న పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష తరువాత 1952 అక్టోబర్‌లో చనిపోయాడు. దాంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను ఏర్పరిచారు. 1953 ఆగస్టులో రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ సంఘాన్ని (ఎస్.ఆర్.పి.) వేశారు. దీంట్లో ఫజల్, ఆలి, కె.ఎం. ఫణిక్కర, హృదయనాథ్ కుంజ్రులు సభ్యులుగా ఉన్నారు. భాషాప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించవలసిందిగా ఈ సంఘాన్ని కోరారు. ఈ సంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా 1956లో పార్లమెంటు రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది. దీని ఆధారంగా 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి. భాషాప్రాతిపదిక రాష్ట్రాలను ఏర్పాటు చేస్తున్నప్పుడు గోండి, సంథాలి లేదా బరావన్ వంటి గిరిజన భాషలను పరిగణనలోకి తీసుకోలేదన్న విషయాన్ని గుర్తించుకోవాలి ; ఆదిపత్య లేదా శక్తిమంత ప్రజానీకం మాట్లాడే తమిళం, తెలుగు వంటి భాషలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటం ప్రజల అభీష్టం ఎలా నెగ్గిందో, ఒక సమస్యను రాజకీయాలు ఎలా పరిష్కరించాయో తెలియజేస్తుంది. ఇప్పుడు ఒకసారి వెనక్కి తిరిగి చూసుకుంటే భాషాప్రాతిపదికన రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ నాయకులు భయపడినట్లుగా దేశాన్ని బలహీన పరచలేదు. అది భారతదేశం బలహీనపడటానికే దోహదపడింది.

**i) పొట్టి శ్రీరాములు ఏ రాష్ట్రంకోసం పోరాటం చేశాడు ?**

**జ.** తెలుగు రాష్ట్రం.

**ii) రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘంలో సభ్యులు ఎవరు ?**

**జ.** ఫజల్ ఆలి, కె.ఎం. ఫణిక్కర్ మరియు హృదయనాథ్ కుంజ్రులు.

**iii) పార్లమెంట్ ఏ సంవత్సరంలో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది ?**

**జ.** 1956

**iv) 1956లో భాషాప్రాతిపదికన ఎన్ని రాష్ట్రాలు ఏర్పడ్డాయి ?**

**జ.** 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు.

**v) భాషాప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటు చేసేటప్పుడు ఏయే గిరిజన భాషలను పరిగణనలోనికి తీసుకోలేదు ?**

**జ.** గోండి, సంథాలి లేదా బరావన్.

**1. రాజకీయాలలో మనం ఏ సూత్రాన్ని గుర్తించబోతున్నాము ?**

**జ.** ఒక వ్యక్తి – ఒక ఓటు, ఒక ఓటు – ఒకే విలువ.

**2. స్వాతంత్ర్యానంతరం దేశనాయకత్వం ముందున్న సమస్యలు ఏవి ?**

**జ.** దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం,సామజిక, ఆర్థిక మార్పులను తీసుకురావటం

**3. స్విట్జర్లాండ్ దేశంలో ని మహిళలకు ఓటు హక్కు ఏ సంవత్సరం నుంచి లభించింది ?**

**జ.** 1971 సం॥

**4. నిరక్షరాస్యత సమస్యను అధిగమించటానికి ఎన్నికల సంఘం ఎటువంటి వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చింది ?**

**జ.** రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సూచించేలా రోజువారీ జీవితం నుంచి కొన్ని గుర్తులను ఉపయోగించటం.

**5. భారతదేశంలోని ఎన్నికలను ఎవరు నిర్వహిస్తారు ?**

**జ.** ఎన్నికల సంఘం.

**6. ఏయే సంవత్సర కాలములో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది ?**

**జ.** 1952, 1957 మరియు 1962.

**7. బ్రిటీష్ కాలంలో గల దేశం ప్రెసిడెన్సీలు ఏవి ?**

**జ.** కలకత్తా, మద్రాసు, బాంబే.

**8. ప్రత్యేక తెలుగు రాష్ట్రంకోసం పోరాడిన అమరజీవి ఎవరు ?**

**జ.** శ్రీ పొట్టి శ్రీరాములు.

**9. భారత పార్లమెంటు ఏ సంవత్సరంలో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది ?**

**జ.** 1956.

**10. మొదటి పంచవర్ష ప్రణాళిక ఏ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చినది ?**

**జ.** వ్యవసాయరంగం.

### ఈక్రింది ఖాళీలను పూరింపుము

1. స్విట్జర్లాండు దేశములో స్త్రీలకు ఓటు హక్కు కల్పించిన సంవత్సరము ................ **(1971)**
2. ప్రచ్ఛన్న యుద్ధం ..................., .................. దేశాల మధ్య ఉంఏదేది. **(రష్యా, అమెరికా)**
3. 29వ తేదీ ఏప్రిల్ నెల 1954 వ సంవత్సరము పంచశీల సూత్రాలపై సంతకం చేసిన దేశాలు ................ **(భారతదేశం, చైనా)**
4. మొదటి సాధారణ ఎన్నికలు జరిగిన సంవత్సరం .......... **(1952)**
5. మొదటి సాధారణ ఎన్నికల యందు ప్రతి పోటీదారునికి ఒక .................. ఉండేది. **(ఎన్నికల బాక్స్)**

6. గరీభి హఠావో (పేదరిక నిర్మూలన) నినాదం చేసిన భారత ప్రధానమంత్రి ...................... **(శ్రీమతి ఇందిరాగాంధీ)**

7. ఐక్యరాజ్య సమితికి కాశ్మీరు సమస్యను లేవనెత్తిన సంవత్సరము ................ **(1948)**

8. ప్రస్తుత భారతదేశ ప్రధాన ఎన్నికల అధికారి .................... **(ఏ.యస్. సంపత్)**

**ఈక్రింది వాటిని జతపరచుము.**

**1.**

| A | | B |
|---|---|---|
| i) 1962 | ( ) | a) పాక్–భారత్ యుద్ధం |
| ii) 1965 | ( ) | b) అధికార భాష చట్టం గావించినది. |
| iii) 1956 | ( ) | c) శ్రీ పొట్టిశ్రీరాములు |
| iv) 1963 | ( ) | d) రాష్ట్రాల పునర్విజభన చట్టం గావించునది |
| v) 1967 | ( ) | e) ఇండో–చైనా యుద్ధం |
| | | f) భారత రాజకీయ చరిత్రలో చారిత్రాత్మక ఎన్నికలు |
| | | g) ప్రణాళిక సంఘం ఏర్పాటు |

❖❖❖

# 19. రాజకీయ ధోరణుల ఆవిర్భావం (1977-2000)

**ఒక మార్కు ప్రశ్నలు**

**1. ఈ రెండు సమస్యలలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు మన ప్రజాస్వామిక రాజతంత్రాన్ని బలపరిచిందా, బలహీన పరిచిందా?**

**జ.** ఈ రెండు సమస్యలు చాలా జటిలమై, ప్రభుత్వానికి సవాల్‌గా నిలిచాయి. అయినప్పటికి ఈ సమస్యలలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు వలన ప్రజాస్వామిక రాజతంత్రాన్ని బలపరిచిందనే చెప్పాలి.

**2. అత్యవసర పరిస్థితిని ముగించిన సంవత్సరమేది ?**

**జ.** అత్యవసర పరిస్థితిని ముగించిన సంవత్సరం – 1977

**3. ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఏర్పాటైన సంవత్సరం ఏది ?**

**జ.** ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఏర్పాటైన సంవత్సరం – 1980

**4. ఆపరేషన్ 'బ్లూస్టార్' చేపట్టిన సంవత్సరం ఏది ?**

**జ.** ఆపరేషన్ 'బ్లూస్టార్' చేపట్టిన సంవత్సరం – 1984

**5. ఇందిరాగాంధీ హత్యకు గురైన సంవత్సరం ఏది ?**

**జ.** ఇందిరాగాంధీ హత్యకు గురైన సంవత్సరం – 1984

**6. భారతదేశ ప్రజాస్వామ్యానికి పరీక్షా కాలం వంటిది ఏది ?**

**జ.** భారతదేశ ప్రజాస్వామ్యానికి పరీక్షా కాలం వంటిది – 1975 – 85

**7. 1975 – 85 మధ్యకాలంలో భారతదేశ ప్రజాస్వామ్యం యొక్క ప్రాధాన్యత ఏమిటి ?**

**జ.** 1975–85 మధ్యకాలంలో భారతదేశంల ఏక పార్టీ ప్రజాస్వామ్యంలోని జారిపోకుండా సమర్థవంతంగా నివారించబడింది.

**8. 1975–85 మధ్యకాలంలో భారతదేశంలో ఉద్భవించిన ఉద్యమాలు ఏవి ?**

**జ.** 1975–85 మధ్యకాలలో భారతదేశంలో ఉద్భవించిన ఉద్యమాలు పర్యావరణ ఉద్యమం, స్త్రీవాద ఉద్యమం, పౌరహక్కుల ఉద్యమం, సాహిత్య ఉద్యమం.

**9. జనతా పార్టీగా ఏర్పడాలని నిర్ణయించిన పార్టీలు ఏవి ?**

**జ.** జనతా పార్టీగా ఏర్పడాలని నిర్ణయించిన పార్టీలు :

1. కాంగ్రెస్ (ఓ) 2. స్వతంత్ర పార్టీ 3. భారతీయ జనసంఘ్ 4. భారతీయ లోక్‌దళ్ 5. సోషలిస్టు పార్టీ

**10. రాజ్యాంగంలోని మౌలిక విలువలు ఏవి ?**

**జ.** రాజ్యాంగంలోని మౌలిక విలువలు : 1. ప్రజాస్వామ్యం 2. దేశ ఐక్యత 3. సమగ్రత 4. సామాజిక, ఆర్థిక మార్పులు.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన వామపక్ష ప్రభుత్వ గురించి వ్రాయుము.**

జ. 1. వామపక్ష రాజకీయ పార్టీలైన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఫార్వర్డ్ బ్లాక్ రివల్యూషన్‌నకు సోషలిస్టు పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సి.పి.ఎం.) వంటివి 1977లో పశ్చిమ రాష్ట్ర ఎన్నికలలో గెలిచి సి.పి.ఎం.కి చెందిన జ్యోతిబసు నాయకత్వంలో వామపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.

2. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉండిపోయిన భూసంస్కరణలను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ముందుగా చేపట్టినది.

**2. ఆపరేషన్ బర్గాను గురించి వ్రాయుము.**

జ. 1. 1987 జూన్‌లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కౌలుదార్లు పేర్లను నమోదు చేసి వాళ్ళ హక్కును కాపాడటానికి ఆపరేషన్ బర్గాన్ చేపట్టింది.

2. కౌలుదార్లను బెంగాల్‌లో బలదార్లు అంటారు.

3. వీళ్ళు భూస్వాములు భూములను సాగుచేస్తూ పంటలో అధికభాగం వాళ్ళకి చెల్లిస్తూ ఉండేవాళ్ళు.

4. పశ్చిమబెంగాల్ గ్రామీణ జనాభాలో ఈ కౌలుదార్లు అధిక సంఖ్యలో ఉండేవాళ్ళు.

**3. సరళీకృత ఆర్థిక విధానంలో ప్రధాన అంశాలు ఏవి ?**

జ. 1. ప్రభుత్వ ఖర్చును బాగా తగ్గించుకోవటం రైతులకు ఇచ్చే సబ్సిడీలలో కోత ప్రజాసేవలు, ఆరోగ్యం వంటి వాటిల్లో కూడా ప్రభుత్వ ఖర్చును తగ్గించుకోవటం.

2. విదేశీ సరుకుల దిగుమతుల మీద పరిమితులను, పన్నులను తగ్గించుకోవటం.

3. భారతదేశంలో విదేశీ పెట్టుబడులపై పరిమితులను తగ్గించుకోవటం.

4. ఆర్థికరంగంలోని అకేక రంగాలలో ప్రైవేటు పెట్టుబడిదారులకు అవకాశం కల్పించటం.

**4. 1977 సాధారణ ఎన్నికల తరువాత ఏ ఏ రాష్ట్రాలలో ఏఏ కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి ?**

జ. 1977 సాధారణ ఎన్నికల తరువాత ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు :

1. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్‌లలో జనతాపార్టీ.

2. పశ్చిమబెంగాల్‌లో సి.పి.ఐ. (ఎం)

3. తమిళనాడులో డి.ఎం.కె గెలిచాయి.

**5. ఏ పాఠశాల విద్యార్థులకు ప్రయోజనాల జాబితా తయారు చేయండి. ఇవి వాళ్ళకు సరిగా అందుతున్నాయా? తరగతి గదిలోనూ బయట క్రీడామైదానంలోనూ ఇంటివద్ద చర్చించండి.**

జ. పాఠశాల విద్యార్థులకు అందవలసిన ప్రయోజనాలు :

1) మధ్యాహ్న భోజన పథకం

2) ఉచిత పుస్తకాల పంపిణీ

3) ఉచిత యూనిఫారం

4) స్కాలర్‌షిప్

5) లైబ్రరి సౌకర్యాలు

6) ఆటస్థలం

7) ప్రయోగశాలలు

వీటన్నింటిని విద్యార్థులు పొందితే చర్యలు తీసుకోవాలి. వీటిమీద విద్యార్థులకు అవగాహన కలిగించాలి.

**6. అత్యవసర పరిస్థితిని తొలగించి ఇందిరాగాంధీ చేపట్టిన చర్యలు ఏవి ?**

**జ.** 1. 1977 జనవరిలో ఎన్నికలు ప్రకటించారు.

2. రాజకీయ ఖైదీలందరిని ఇందిరాగాంధీ విడుదల చేసి స్వచ్ఛ, కదలికలు, ప్రచార ఉద్యమాలు సమావేశాలను అనుమతించాలని అన్ని నియంత్రణలను సెన్సారును తొలగించారు.

**7. 1977 సాధారణ ఎన్నికల నాటినుండి 1980 ఎన్నికల వరకు జాతీయస్థాయిలో జరిగిన రాజకీయ పరిస్థితిని వివరింపుము.**

**జ.** 1. 1977 సాధారణ ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని స్వేచ్ఛగా పునరుద్ధరిస్తామన్నా వాగ్దానంతో జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది.

2. అంతర్గత విభేదాల కారణంగా దానివలన ప్రభావితం అయ్యింది.

3. అంతర్గత కీచులాటలకు ఫిరాయింపులకు ఈ పాలన గుర్తుండిపోయింది.

4. పార్టీలో అంతర్గత కుమ్ములాటవల్ల 3 సం॥రాల లోపే ప్రభుత్వం పోయి 1980లో తాజా ఎన్నికల నిర్వహణకు దారితీసింది.

5. 1980లో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. రాష్ట్రాలలో వేరే రాజకీయ పార్టీలకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం వాటిని తొలగించిన అనేకం ఉనానయి. ప్రజాస్వామిక సూత్రాలను ఇది ఎలా భంగం కలిగిస్తోందో చర్చించండి.**

**జ.** 1. ప్రపంచంలోనే విశాలమైన ప్రజాస్వామ్య దేశం భారతదేశం. ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు తొలగించడమనేది ప్రజాస్వామ్య మౌలికసూత్రాలకు విరుద్ధం.

2. జనతాపార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు సమాఖ్యసూత్రాలను బలహీనపరిచి, అధికార కేంద్రీకరణక మద్దతునిచ్చాయి.

3. ప్రజాస్వామ్యాన్ని స్వేచ్ఛని పునరుద్ధరిస్తామన్న వాగ్దానంతో జనతా పార్టీ అధికారంలోకి వచ్చి, ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛని నామరూపాల్లేకుండా చేసింది.

4. ఇటువంటి చర్యలు కేంద్రం యొక్క ఆధిక్యతను తెలుపుతూ, ప్రాథమిక హక్కులను భంగకరమవుతాయి.

5. ఇటువంటి చర్యలు కొనసాగుతూనే ఉన్నట్లయితే భారతదేశం ఏకకేంద్ర రాజ్యంగా మారిపోతుంది.

**2. ఎన్.టి.ఆర్ రాజకీయాలలో ఈ దిగువ అంశాల ప్రాముఖ్యతను చర్చించండి.**

**i) సినీ హీరోగా ఉన్న నేపథ్యం ii) రాష్ట్ర ఆత్మగౌరవం కోసం పోరాటం iii) పేదలకు జనాకర్షక సంక్షేమ పథకాలు**

**iv) ఇతర ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు**

**జ. i) సినీ హీరోగా ఉన్న నేపథ్యం :**

ఎన్.టి.ఆర్ తెలుగు సినిమా రంగంలో అనేక జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాలలో నటించి తన నటనాశైలితో అశేష ఆంధ్ర ప్రజానీకాన్ని మెప్పించి, వారి అభిమాన నటుడై, ఆదరాభిమానాలు పొందాడు.

**ii) రాష్ట్ర ఆత్మగౌరవం కోసం పోరాటం :**

1. ఎన్.టి.ఆర్ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులను కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం తరచూ మారుస్తుండటం చూశారు.

2. పైనుంచి నాయకులకు రుద్దటం ఇక్కడి ప్రజలకు నచ్చలేదు.

3. జాతీయ కాంగ్రెస్ నాయకత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ నాయకత్వానికి తగినంత గౌరవం లభించటం లేదని భావించసాగారు.

4. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి అవమానం జరిగిందని భావించసాగారు.

5. తెలుగువారి ఆత్మగౌరవం కోసం తె.దే.పా కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

**iii) పేదలకు జనాకర్షక సంక్షేమ పథకాలు :**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు :

1. పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం.

2. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం

3. మద్యపాన నిషేధం.

**iv) ఇతర ప్రాంతీయ పార్టీలతో సంబంధాలు :**

1. 1984లో ఆపరేషన్ కోసమని అమెరికా వెళ్ళినప్పుడు గవర్నర్ ఆయన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు.

2. తె.దే.పా నుంచి కాంగ్రెస్‌కి పార్టీ ఫిరాయించిన ఎన్. భాస్కరరావుని ముఖ్యమంత్రి గవర్నర్ ఆహ్వానించారు.

3. అమెరికా నుంచి తిరిగి వచ్చిన ఎన్.టి.ఆర్. గవర్నర్ చర్యను సవాలు చేస్తూ శాసన సభ్యులతో మెజారిటీ మద్దతు తనకీ ఉందని నిరూపించారు.

4. తన ప్రభుత్వాన్ని అకారణంగా తొలగించటంపై చేసిన పోరాటంలో ఎన్.టి.ఆర్‌కి ఇతర రాష్ట్రాలతో అధికారంలో ఉన్న సిపిఐ (ఎం), డి.ఎం.కె, ఎస్.ఎ.ఐ., నేషనల్ కాన్ఫరెన్స్ వంటి అనేక పార్టీలు మద్దతు నిచ్చాయి.

**ప్రధానమంత్రి క్షమాపణ :**

రాజ్యసభలో డా.మన్‌మోహన్ ప్రకటన –

.......... 1984లో జరిగిన ఈ మహాజాతీమ విపత్తులో నాలుగువేలమంది చంపబడ్డారు. ఒకే దేశంగా కలిసి పనిచేస్తున్నా సందర్భంలో ఇటువంటి ఘోర విషాదాలు దేశంలో తిరిగి ఎన్నడూ జరగకుండా కొత్తదారులు కనుక్కోవటానికి ప్రయత్నించి ........... ఒక సిక్కు ప్రజలకే కాకుండా మొత్తం భారతదేశానికి క్షమాపణలు చెప్పటానికి నేను తటాయించాను ఎందుకంటే 1984లో జరిగింది మన రాజ్యాంగంలో పొందుపరిచిన దానికి జాతి అన్న భావనను పూర్తి వ్యతిరేకమయింది. మా ప్రభుత్వం తరుపున ప్రజలందరి తరుపున ఇటుంటి ఘటన జరిగినందుకు నేను సిగ్గుతో తలవంచుకుంటున్నా. అయితే దేశ వ్యవహారాల్లో శిఖరాలు ఉంటాయి. లోతులు ఉంటాయి. గతం మనతో ఉంది. దానిని తిరగమనలేము. కానీ మానవులుగా మనమందరకీ మెరుగైన భవిష్యత్తును రూపొందించగల సామర్థ్యం దృఢ చిత్తత మనకి ఉన్నాయి.

(pmihdia mic co/RS%20 speech.pdf).2005 ఆగస్టు 11

**పై సమాచారాన్ని చదివి క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

**1. ఈ ఉపన్యాసంలోని ప్రధాన సందేశమేమిటి ?**

**జ.** 1. 1984లో జరిగిన ఘోర విషాదాలు దేశంలో తిరిగి ఎన్నడూ జరగకుండా కొత్తదారులు కనుక్కోవటానికి ప్రయత్నించాలి.

2. 1984లో జరిగిన ఘోరానికి నేను క్షమాపణ తెలియజేస్తున్నాను అని మన్‌మోహన్‌సింగ్ అన్నాడు.

**2. ఈ ఉపన్యాసం ఏ సంకేతాలను పంపిస్తోంది ?**

**జ.** 1. దేశ వ్యవహారాలలో శిఖరాలు ఉంటాయి. లోయలు ఉంటాయి. కొన్నిసార్లు కొన్ని రకాలైన పనులు చేయవలసి వస్తుంది.

2. గతాన్ని తిరగమనలేము. కాని మానవులు కనుక మెరుగైన భవిష్యత్తులను రూపొందించగల సామర్థ్యం ధృడచిత్తం కలిగి వుండాలని సంకేతాలిస్తుంది.

**3. ప్రధానమంత్రి ఈ ఉపన్యాసం చెయ్యటంలోని ప్రాముఖ్యత ఏమిటి ?**

**జ.** 1. 1984లో జరిగిన మన రాజ్యాంగంలో పొందుపరిచిన దానికి జాతి అన్న భావనకు పూర్తి వ్యతిరేకమయినది.

2. మా ప్రభుత్వం తరుపున ప్రజలతరుపున ఇటువంటి ఘటన జరిగినందుకు నేను సిగ్గుపడుతున్నానని తెలియజేసారు.

**4. నేను సిగ్గుపడుతున్నానని ప్రధానమంత్రి ఎందుకు అన్నారు ?**

**జ.** మా ప్రభుత్వం తరుపున, ప్రజల తరుపున ఇటువంటి ఘటన జరిగినందుకు నేను సిగ్గుపడుతున్నానని తెలియజేసారు.

**5. మానవులు మెరుగైన భవిష్యత్తుకు ప్రధాని ఏం చేయాలన్నారు ?**

**జ.** గతాన్ని తిరిగమనలేము. కానీ మానవులం కనుక మెరుగైన భవిష్యత్తును రూపొందించగలం. సామర్థ్యం, ధృఢచిత్తం కలిగి వుండాలని సంకేతాలిస్తుంది.

**రాజకీయ ధోరణుల ఆవిర్భావం :**

| National Front 1996–1990 |
|---|
| Governing Parties |
| JD ; DMK ; AGP ; TDP; Jammu & Kashmir National Conference (dKNC) నేషనల్‌ఫ్రంట్ |
| మద్దతు ఇచ్చిన పార్టీలు : |
| Supporting Parties : CMP ;CPI ; BJP |

| National Front 1996–1998 |
|---|
| Governing Parties |
| JKNC ; TDP ; TMC ; CPI ;AGP ; DMK; MGP ; Samajwadi Party యునైటెట్ ఫ్రంట్ |
| మద్దతు ఇచ్చిన పార్టీలు : |
| Supporting Parties : CPM |

This is not a complete list National Parties that either supported for were part of the government. Often we have listed only those parties

| National Democratic Alliance 1998–2004 |
|---|
| Governing Parties |
| నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ JDu ; SAD ; AIADMK, JKNC ; Trinamool congress; Biju Janata Dal ; Shiva Sena ; |
| మద్దతు ఇచ్చిన పార్టీలు : |
| Supporting Parties : TDP |

**పైన కనపరచిన టేబుల్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

**1. 1989–1990 సంవత్సరమున నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వమును ఏర్పాటు చేసిన పార్టీలు ఏవి ?**

**జ.** JD; DMK; AGP ; TDP ; జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ప్రభుత్వమును ఏర్పాటు చేసినవి.

**2. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వమునకు మద్దతు ఇచ్చిన పార్టీ ఏది ?**

**జ.** CPM పార్టీ

**3. ఏ సంవత్సరంలో నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ ప్రభుత్వము ఏర్పాటు చేసినది ?**

**జ.** 1998–2004 సంవత్సరములో ప్రభుత్వమును ఏర్పాటు చేసినది.

**4. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వమునకు మద్దతు ఇచ్చిన పార్టీ ఏది ?**

**జ.** T.D.P.

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రకటించిన రాజకీయ పార్టీ ............ **(తెలుగుదేశం పార్టీ (T.D.P.))**
2. భారతదేశంలో టెలికమ్యూనికేషన్ సాంకేతిక విజ్ఞానాన్ని విప్లవంగా తెచ్చినవారు .......... **(రాజీవ్‌గాంధీ)**

3. IMF విస్తరించి వ్రాయుము. ................................ **(అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్))**

4. కాంగ్రెసేతర భారత మొదటి ప్రధాని ................ **(మొరార్జీ దేశాయ్)**

5. మండల కమిషన్ ప్రతిపాదనలు అమలు పరచిన ప్రధానమంత్రి ............... **(వి.పి.సింగ్)**

6. సిక్కుల తీవ్రవాద బృందం నాయకుడు బింద్రేన్‌వాలా సిక్కులకు ప్రత్యేక ............... దేశం కావాలని కోరాడు. **(ఖలిస్తాన్)**

7. రాజీవ్‌గాంధీని హత్యగావించిన సంస్థ ..................... **(LTTE – Liberation Tigers of Tamil/Ealam)**

8. ఆపరేషన్ బర్గ్‌ను స్థాపించిన రాష్ట్రం .................. **(పశ్చిమబెంగాల్)**

9. అస్సాం రాష్ట్రంలోని బయటి ప్రజలు ................. **(బెంగాళివారు)**

10. మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనందు కాంగ్రెస్ పార్టీని ఓడించిన పార్టీ ............... **(తెలుగుదేశం)**

11. గ్రామ ప్రాంతంలో స్థానిక స్వయంపాలనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ ...............**(73వ రాజ్యాంగ సవరణ)**

12. పట్టణ ప్రాంతంలో స్థానిక స్వయంపాలనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ ............... **(74వ రాజ్యాంగ సవరణ)**

13. అయోధ్యనందు రామమందిరం నిర్మించుటకు గాను బాబ్రిమసీదు కూల్చిన సంవత్సరం .............. **(1992)**

14. అస్సాం గణపరిషత్ రాజకీయపార్టీకి అనుబంధ విద్యాసంస్థ **(AASU – All Assam Students Union)**

15. 6వ లోక్‌సభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన వారు ................. **(శ్రీ నీలం సంజీవరెడ్డి)**

❖❖❖

# 20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం

## ఒక మార్కు ప్రశ్నలు

**1. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఐక్యరాజ్య సమితి ఏర్పాటుకు పత్రాన్ని తయారుచేసిన దేశాలేవి ?**

జ. అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, మరియు ఫ్రాన్స్.

**2. ఐక్యరాజ్యసమితిలో 2014 నాటికి గల సభ్యదేశాల సంఖ్య ఎంత ?**

జ. 193

**3. ఐక్యరాజ్యసమితి ఎప్పుడు ఏర్పడింది ?**

జ. 24-10-1945

**4. రెండవ ప్రపంచ యుద్ధానంతరం గల రెండు అగ్ర రాజ్యాలు ఏవి ?**

జ. U.S.A, U.S.S.R.

**5. అమెరికా, జపాన్‌లలో ఏయే ప్రాంతాలపై అణుబాంబులు వేసింది ?**

జ. హిరోషిమా, నాగసాకి

**6. ఆఫ్రికాలో బెల్జియం ప్రధాన వలస ఏది ?**

జ. కాంగో

**7. పోర్చుగల్ వలస 'అంగోలా' ఏ సంవత్సరంలో స్వాతంత్ర్యాన్ని పొందింది ?**

జ. 1975వ సంవత్సరంలో

**8. N.A.T.O. ను విస్తరింపుము.**

జ. ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ.

**9. S.E.A.T.O. ను విస్తరింపుము.**

జ. సౌత్ ఈస్ట్ ఏసియన్ ట్రీటి ఆర్గనైజేషన్

**10. చంద్రమండలంపై అడుగుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు ?**

జ. 1969వ సంవత్సరంలో చంద్రమండలంపై అడుగుపెట్టిన అమెరికాకు చెందిన మొదటి వ్యక్తి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్.

**11. 1955వ సంవత్సరంలో జరిగిన బాండుంగ్ సదస్సు ఎక్కడ జరిగింది ?**

జ. ఇండోనేషియా

**12. పశ్చిమ ఆసియా అని దేనిని అంటారు ?**

జ. యూరప్, ఆసియా దేశాల మధ్య భాగాన్ని పశ్చిమ ఆసియా అంటారు.

**13. యూదులు పాలస్తీనాని ఎలా పరిగణిస్తారు ?**

**జ.** 'వాగ్దత్త భూమి'

**రెండు మార్కుల ప్రశ్నలు**

**1. వలసపాలన నుంచి విముక్తి అంటే ఏమిటి ?**

**జ.** 1. ముడిపదార్థాల దోపిడీకై ఐరోపాదేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, పోర్చుగీస్ మరియు డచ్‌లు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలను తమ వలస దేశాలుగా మార్చి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్నారు.

2. ఈ వలసదేశాలు చాలావరకు రెండవ ప్రపంచ యుద్ధానంతరం జాతీయ ఉద్యమాలు చేపట్టి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాయి. ఈ ప్రక్రియను వలసపాలన నుంచి విముక్తి పొందటం అంటారు.

**2. రెండు అగ్రరాజ్యాల మధ్య పోటీతో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏ విధంగా ప్రభావితం అయ్యాయి ?**

**జ.** 1. వలసదేశాలు స్వాతంత్ర్యం పొందేనాటికి ప్రపంచంలో రెండు అగ్రరాజ్యాలైన అమెరికా మరియు రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నెలకొని ఉంది.

2. అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థకు సంబంధించినది కాగా రష్యా కమ్యూనిస్టు వ్యవస్థకు సంబంధించినది.

3. అయితే అప్పుడే స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోని దేశాలు ఇటు అమెరికా కూటమిలో కాని, అటు రష్యా కూటమిలో గాని చేరకుండా కొత్తగా అలీన విధానము అనే నూతన కూటమిని ఏర్పాటు చేసుకున్నాయి. కొన్ని దేశాలు మాత్రం ఈ రెండు అగ్రరాజ్యాల మధ్య విభేదాలు తమకు సానుకూలంగా వాడుకున్నాయి.

**3. యుద్ధాలకూ, పేదరికం సమాన అభివృద్ధి లేకపోవటం, దేశాల మధ్య సాంస్కృతిక అనసంధానానికీ మధ్య గల సంబంధం ఏమైనా ఉందా ?**

**జ.** 1. ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలకు కారణం సైద్ధాంతిక, రాజకీయ విభేదాలు, సామ్రాజ్యవాదం, సైనిక, ఆర్థిక వ్యవస్థ సమస్యలను కారణంగా చెప్పవచ్చు.

2. పేదరికం, సమాన అభివృది, దేశాలమధ్య సాంస్కృతిక కారకాలుగా పేర్కొనవచ్చు. ఎందుకనగా ఆహారము, భూపంపిణీ, సామాజిక, ఆర్థిక సంస్కరణలు మొదలగునవి వీటితో ముడిపడి ఉన్నాయి.

**4. ఐదు దేశాలను ఇచ్చిన ప్రత్యేక అధికారాలు అప్రజాస్వామికం కాబట్టి వాటిని రద్దు చేయాలని కొంతమంది వాదిస్తుంటారు. అయితే ఈ దేశాలకు ప్రత్యేక అధికారాలు లేకపోతే ఐక్యరాజ్యసమితి సాఫీగా పనిచెయ్యలేదని కొంతమంది అంటారు చర్చించండి.**

**జ.** 1. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో ఐదు శాశ్వత సభ్యదేశాలైనా అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలు 'వీటో' అనే ప్రత్యేక అధికారాన్ని చెలాయిస్తున్నాయి.

2. వీటితోపాటు భద్రతామండలిలో పది తాత్కాలిక సభ్యదేశాలు ఉన్నప్పటికీ వాటికి ఉన్న అధికారాలు నామమాత్రమే.

3. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావం నుండి కేవలం ఈ ఐదు రాజ్యాలే ఈ ప్రత్యేక అధికారాలను వినియోగించుకొంటున్నాయి. ఇవి అప్రజాస్వామికం ఎందుకనగా అభివృద్ధి చెందిన దేశాలే దీనిలో భాగస్వాములుగా ఉండటం వల్ల నియంతృత్వానికి దారితీసే ప్రమాదం ఉంది. ఈ ఒక్క అధికారాన్ని వినియోగించుకొని వేరు ప్రపంచదేశ రాజకీయాలను ప్రభావితం చేయటంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి.

4. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలో 200 పైగా దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. అందువల్ల ఈ విభాగంలో మిగిలిన రాజ్యాలకు కూడా అవకాశం కల్పించటం వల్ల ఐక్యరాజ్య సమితి పట్ల ప్రపంచ దేశాలు విశ్వాసాన్ని పెంపొందించు కుంటాయి.

**6. అలీనోద్యమ సూత్రాలను అగ్రరాజ్యాలు ఎల స్పందించాయి ?**

**జ.** 1. రెండు అగ్రరాజ్యాలు అమెరికా, రష్యాలు పోటీపడుతూ వివిధ దేశాలను తమవైపుకి లాక్కోవటానికి ప్రయత్నిస్తున్న నేపథ్యం నేపథ్యంలో భారతదేశం వంటి దేశాలు స్వతంత్ర వైఖరిని వ్యక్తపరచటానికి అలీనోద్యమం దోహదపడింది.

2. రెండు అగ్రరాజ్యాలు అలీనోద్యమాన్ని అనుమానపు దృష్టితో చూశాయి.

3. అంతర్జాతీయ అంశాలపై అలీనోద్యమం రష్యాకి దగ్గరగా వుందని అమెరికా భావించేది. దీనికి ఉదాహరణగా ఆఫ్ఘనిస్తాన్‌పై సోవియట్ రష్యా దాడిచేయటం వల్ల స్పందించకపోవటం అలీనోద్యమం నిష్పక్ష సిద్ధాంతాలకు భిన్నంగా ఉండటమే.

4. అలీనోద్యమ దేశాలు కూడా ఒకదానితో ఒకటి యుద్ధానికి దిగటాన్ని కూడా సభ్యదేశాలు ఏమీ చేయలేకపోయాయి.

ఉదా : ఇరాన్, ఇరాక్ యుద్ధము.

5. అయినప్పటికీ రెండు అగ్రరాజ్యాల మధ్య చీలిన ప్రపంచ నేపథ్యంలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు. అంతర్జాతీయ వ్యవహారాలలో స్వతంత్రంగా వ్యవహారాలలో స్వతంత్రంగా వ్యవహరించటానికి ఆలీనోద్యమం సహాయపడింది.

**8. అరబ్బులు, పాలస్తీనియన్లు మధ్య ఘర్షణకు కారణాలు వివరించండి.**

**జ.** 1. పాలస్తీనా అనేది పశ్చిమ ఆసియా ప్రాంతంలో గల ప్రదేశము. ఇది యూదులు, క్రైస్తవులు,ముస్లింలందరికీ పవిత్ర స్థలం.

2. ఇక్కడి యూదులు ఈ భూమిని తమ సొంత భూమిగా పరిగణిస్తారు. ప్రాచీన కాలంలో యూదులకు ఇక్కడి నుండి తరిమివేయటంతో వారు యూరప్, ఆసియాలకు వలసవెళ్ళారు.

3. కాని ప్రపంచ వ్యాప్తంగా యున్న యూదులను ఏకంచేయటం ద్వారా తమ మాతృభూమి అయిన పాలస్తీనాను తిరిగి పొంది ప్రత్యేక దేశాన్ని నిర్మించే ఉద్దేశ్యంతో జయానిస్ట్ ఉద్యమాన్ని యూదులు ప్రారంభించారు. అయితే అప్పటికే పాలస్తీనాలో నివసిస్తున్న అరబ్బు ముస్లిములు దీనిని వ్యతిరేకించారు.

4. ఈ విధంగా అరబ్బులకూ, యూదులకూ మధ్యపాలస్తీనాపై ఆధిపత్యం కోసం ఘర్షణలు జరిగాయి.

**15. దలైలామాకి, అతని టిబెట్ అనుచరులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వటం సరైనదేనా ?**

**జ.** 1. చైనా, భారతదేశాల మధ్యనున్న టిబెట్ స్వతంత్ర బఫర్ ప్రాంతంగా ఉండేది. ఈ టిబెట్‌లో దలైలామా అనే సాధువు మరియు అతని అనుచరులు ఉండేవారు.

2. టిబెట్‌లోని 1950వ సంవత్సరంలో జరిగిన తిరుగుబాటుని చైనా అణిచివేసినప్పుడు దలైలామా భారతదేశ ఆశ్రయాన్ని కోరాడు.

3. అప్పటి పరిస్థితుల దృష్ట్యా భారతదేశం దలైలామాకు, అతని అనుచరులకు ఆశ్రయాన్నిచ్చింది. ఇది సమర్ధనీయమైన సంఘటన.

**18. రెండు దేశాల మధ్య శాశ్వత శాంతి నెలకొల్పటానికి భారతదేశం, పాకిస్తాన్‌లు ఏ చర్యలు తీసుకోవాలి ?**

**జ.** 1. కాశ్మీర్ సమస్యను ఇతర దేశాలు జోక్యం లేకుండా రెండు దేశాలు శాంతియుత సంప్రదింపులు, చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి.

2. రెండు దేశాల మధ్య వ్యాపార వాణిజ్యాల విషయాలలో గల అడ్డంకులు తొలగించుకోవటానికి అవసరమైన సరళీకృత విధానాలు అమలు చేయాలి.

3. 'ఉగ్రవాదం' అనే సమస్యను రెండుదేశాలు సంయుక్తంగా కలిసి పోరాడటం ద్వారా అంతం చేయాలి.

4. వాణిజ్యం, పర్యటన, క్రీడలు మొదలగునవి ఇరుదేశాల మధ్య అనుసంధానం చేసుకోవటం ద్వారా సంబంధాలు మరింత బలపడతాయి. స్నేహవారధులు నిర్మించబడతాయి.

**20. పొరుగునున్న పెద్ద దేశాలు 'పెద్దన్నలాగా' వ్యవహరిస్తున్నాయని అనేక చిన్న దేశాలు ఆరోపిస్తూ ఉంటాయి. దీని అర్థం ఏమై ఉంటుంది ?**

**జ.** 1. చిన్నదేశాలు తక్కువ వైశాల్యము, జనాభా, రక్షణ దళాలను కూడా తక్కువగా కలిగి ఉండి అభద్రతా భావంతో ఉంటాయి.

2. ఈ అభద్రతా భావం పోవటానికి ఇవి తమ సమీప పెద్ద దేశాలతో సత్సంబంధాలు కలిగి ఆర్థికపరమైన మద్దతు మౌళిక వసతులు, సాంకేతిక పరిజ్ఞానం మొదలగు అన్ని రకాల సహాయాలను పొందుతాయి. ఈ సందర్భంలో పెద్ద దేశాలు చేసే ఏ పనినైనా ఇవి సమర్థించవలసి ఉంటుంది.

3. కావున పొరుగునున్న పెద్ద దేశాలు 'పెద్దన్నలాగా' వ్యవహరిస్తున్నాయని చిన్న దేశాలు ఆరోపిస్తూ ఉంటాయి.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**3. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ అధికారంలో ఎటువంటి మార్పులు వచ్చాయి ?**

**జ.** 1. రెండవ ప్రపంచ యుద్ధం యూరప్‌లోనే కాకుండా మొత్తం ప్రపంచంలోని రాజకీయ స్వరూపాన్నే పూర్తిగా మార్చివేసింది.

2. సాధారణంగా ప్రపంచం మొత్తం మీద ముఖ్యంగా యూరప్‌లో అధికార సంతులనానికి సంబంధించి కొత్త రూపం ఏర్పడింది.

3. అమెరికా, రష్యాలు ప్రపంచంలో అగ్రశ్రేణి శక్తులుగా అవతరించాయి.

4. ప్రపంచం మొత్తం, సిద్ధాంతపరమైన విభేదాల వల్ల విడిపోయింది.

5. ఈ విభేదాలు రెండు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారితీశాయి.

6. ప్రపంచం రెండు అధికార కుటుంబములుగా విడిపోయింది.

7. కాలక్రమములో జాతీయవాద స్ఫూర్తిపెరగటం వల్ల ఆఫ్రికా, ఆసియా దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొని అలీనదేశాల తృతీయ కూటమిగా ఏర్పడ్డాయి.

**4. ప్రపంచంలో శాంతి నెలకొల్పటానికి ఐక్యరాజ్యసమితి నిర్వహించే వివిధ పాత్రలు ఏమిటి ?**

**జ.** రెండవ ప్రపంచ యుద్ధానంతరం అక్టోబరు 24, 1945వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించింది. ప్రపంచంలో శాంతిని నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి నిర్వహించిన వివిధ పాత్రలు :

1. డచ్చి నుండి ఇండోనేషియాకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టింది.

2. అరబ్బులకూ, యూదులకూ మధ్య పాలస్తీనాలో ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించింది.


3. యూదులకోసం ప్రత్యేక ఇజ్రాయెల్ రాజ్యాన్ని ఏర్పాటు చేసింది.

4. సైనిక చర్య ద్వారా దక్షిణ కొరియా మీద ఉత్తర కొరియా దురాక్రమణను నిలిపివేసింది.

5. సూయజ్ కాలువ సంక్షోభం మీద ఇంగ్లాండ్ ఈజిప్టుకు మధ్య యుద్ధాన్ని నివారించడంలో సఫలమైంది.

6. పాకిస్తాన్, కాశ్మీర్ మీద దురాక్రమణకు పాల్పడినప్పుడు జోక్యం చేసుకొని భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం నివారించటానికి ప్రయత్నించింది.

7. గ్రీక్‌లకు, టర్కీలకు మధ్య సంఘర్షణను నివారించుటకు సైప్రస్‌కు తోడ్పడింది.




**గ్రాఫ్‌ను పరిశీలంచి క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.**

**1. క్రింది గ్రాఫ్ దేనిని సూచిస్తుంది ?**

**జ.** రష్యా మరియు అమెరికా దేశాల ఆయుధాల సంపదన సూచిస్తున్నది.

**2. ఏ దేశము ఎక్కువ యుద్ధాయుధాలను సమకూర్చుకున్నది ?**

**జ.** రష్యా దేశము ఎక్కువ ఆయుధాలు సమకూర్చుకున్నది.

**3. ఏ కారణము చేత అధిక ఆయుధ సంపదను తగ్గించుకున్నవి.**

**జ.** 1985–1991 సంవత్సరాల మధ్య అణుపరీక్షలపై నిషేధం విధించడం వల్ల ఆయుధాలు తగ్గాయి.

**4. 1945 సం॥ తరువాత ఏ కారణం చేత అణ్వాయుధాలు పెంచుకోవలయునని అమెరికా, రష్యా నిర్ణయించుకున్నాయి ?**

**జ.** అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం, సైనిక ఒప్పందాలు కారణమున ఆయుధ సంపద పెంచుకున్నాయి.

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** **$^1/_2$ మా**

1. మొదటిసారిగా అంతరిక్షములోనికి రష్యా దేశము స్పుత్నిక్ ఉపగ్రహము ద్వారా పంపిన వ్యక్తి **(యూరిగగారిన్)**
2. పెట్టుబడిదారి విధానము ............... సామ్యవాదంను ................. అనుసరిస్తున్నాయి. **(అమెరికా, రష్యా)**
3. ప్రచ్ఛన్న యుద్ధం అనగా .................. **(నేరుగా యుద్ధములో దిగకుండా యుద్ధం ప్రోత్సహించడం)**
4. ఐక్యరాజ్యసమితి తీసుకొన్న నిర్ణయాన్ని భద్రతామండలిలోని శాశ్వత సభ్యత్వ దేశాలు తిరస్కరించడాన్ని .................. అంటారు. **(వీటో అధికారం)**
5. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితిలోని సభ్యులు ....................... **(193)**
6. అంతర్జాతీయ న్యాయస్థానం .................... నందు కలదు. **(హేగ్)**
7. W.H.O. అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ ................. నందు కలదు. **(జెనీవా)**
8. UNESCO ఐక్యరాజ్యసమితి విద్యా, విజ్ఞాన శాస్త్ర సాంస్కృతిక సంస్థ ................ నందు కలదు. **(పారిస్)**
9. UNICEF ఐక్యరాజ్యసమితి బాలల అత్యవసర నిధి సంస్థ ............. నందు కలదు. **(న్యూయార్క్)**
10. ఐక్యరాజ్యసమితి (UNO) ముఖ్య అధికారి .................... న్యూయార్క్ నందు ఉంటారు. **(సెక్రటరీ జనరల్)**
11. NATO .......................... **(ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ)**
12. కమ్యూనిస్టుల సంధీ వ్యవస్థ .............. **(వార్సాప్యాక్ట్ (WARSAW PACT))**
13. SEATO ............................. **(సౌత్ ఈస్ట్, ఏషియన్, ట్రీటి ఆర్గనైజేషన్)**
14. CENTO ................. **(సెంట్రల్ ట్రీటి ఆర్గనైజేషన్)**
15. NAM ............ అలీనోద్యమము. **(Non Alignment)**
16. యూదుల ద్వారా ఏర్పడిన ఉద్యమము ...................... **(జెమినిస్ట్ మూమెంట్)**
17. బాండుంగ్ సమావేశము జరిగిన సంవత్సరము ............. **(1955)**
18. PLO అనగా ............... **(పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్)**
19. తాష్కెంట్ ఒప్పందంపై సంతకం చేసినవారు (1966) ...............

    **(జనరల్ అయూబ్ ఖాన్, పాకిస్థాన్, లాల్‌బహదూర్ శాస్త్రి భారతప్రధాని)**
20. సిమ్లా ఒప్పందంపై సంతకం చేసిన వారు .............................

    **(భారత ప్రధాని ఇందిరాగాంధీ, పాకిస్తాన్ ప్రధాని జులికర్ అలి బుట్టో)**
21. రష్యా అధ్యక్షులు మైకేల్ గొర్బచేవ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు ....................... **(గ్లాస్‌నోస్త్, పెరిస్త్రోయికా)**

❖❖❖

# 21. సమకాలీన సామాజిక ఉద్యమాలు

**I. ఈ క్రింది ఖాళీలను పూరింపుము.** $^1/_2$ మా

1. మేధాపాట్కర్ ................ ఉద్యమ నాయకుడు. **(నర్మదా బచావో ఆందోళన)**
2. సైలెంట్ వ్యాలీ ............... రాష్ట్రములో కలదు. **(కేరళ)**
3. నాపాలం బాంబులను అమెరికా .................. దేశంపై ప్రయోగించింది. **(వియత్నాం)**
4. మైరాపైబి ఉద్యమం .................. రాష్ట్రంలో ప్రారంభమైంది. **(మణిపూర్)**
5. మైరాపైబి అనగా ....................... **(కారణను పట్టుకున్నవాళ్ళు)**
6. భోపాల్ దుర్ఘటన .................... సంవత్సరంలో జరిగింది. **(1984)**
7. అమెరికాలోని నల్లజాతీయులు ................. ప్రాంతంలో బస్సులను బహిష్కరించారు. **(మాంటిగోమరి)**
8. సంపూర్ణ మద్యపాన నిషేధము రాష్ట్రములో ................ సం॥లో నిషేదించబడింది. **(1995)**

**ఈక్రింది వాటిని జతపరచుము.**

**1.**

| A | | B |
|---|---|---|
| i) మార్టిన్ లూథర్‌కింగ్ | ( ) | a) యు.యస్.యస్.ఆర్ |
| ii) ఇరోం షర్మిలా | ( ) | b) జర్మనీ |
| iii) గోర్బచేవ్ | ( ) | c) నెల్లూరు జిల్లా |
| iv) సైలెంట్ వ్యాలి | ( ) | d) U.S.A. |
| v) మద్యపాన నిషేధ ఉద్యమం | ( ) | e) మణిపూర్ |
| | | f) కేరళ |

**జవాబులు**

1. d e a f c

**II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**1. N.B.A. ను విస్తరించుము.**

**జ.** నర్మదా బచావో ఆందోళన

**2. భయంకరమైన విషవాయువు వెలువడిన రాష్ట్రము ఏది ?**

**జ.** మధ్యప్రదేశ్

**3. అమెరికా యుద్ధంలో వియత్నాం ప్రజలు ఏ యుద్ధ విధానాన్ని అనుసరించారు ?**

**జ.** గెరిల్లా యుద్ధము.

**III. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

**1. గ్రీన్‌పీస్ ఉద్యమం అనగానేమి ? దీని ప్రధాన కార్యాలయం ఎక్కడ కలదు ?**

**జ.** గ్రీన్‌పీస్ ఉద్యమం అణుపరీక్షలకు వ్యతిరేకంగా పుట్టిన ఉద్యమం. ఇది నలభై దేశాలలో విస్తరించి ఉంది. దీని ప్రధాన కార్యాలయము నెదర్లాండ్ రాజధాని అయిన అమ్‌స్టర్‌డామ్‌లో కలదు.

**క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.**

**1. సామాజిక ఉద్యమాల మౌళిక అంశాలు అంటే ఏమిటి ?**

**జ.** 1. సామాజిక ఉద్యమాలు ముఖ్యంగా ప్రాథమిక హక్కులు,సమానత్వం, అవకాశం, పర్యావరణం మొదలగు విషయాలలో ప్రజలు అభద్రతా భావానికి గురవ్వటం వల్ల పుట్టుకొస్తాయి.

2. ఈ ఉద్యమాలు రాజకీయపార్టీలకు మరియు వ్యక్తులకు తరుచుగా దూరంగా ఉంటాయి.

3. ఉద్యమకారులందరూ ఏకతాటిపై నిలబడిపోరాడతారు.

4. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన వారు ఈ ఉద్యమంలో సభ్యులుగా ఉంటారు.

5. సామాజిక ఉద్యమ కార్యకర్తల కార్యక్రమాలు అన్నీ ప్రజాస్వామ్య బద్ధంగా వుంటాయి.

6. దేశంలో వేళ్ళూనికొని ఉన్న రాజకీయ వ్యవస్థలు తమ ఆశలను పూర్తిచేయునపుడు లేదా పోరాడే అశమున్నప్పుడు సామాజిక ఉద్యమాలు తలెత్తుతాయి.

**2. సామాజిక ఉద్యమాలు ఉదాహరణలతో సాధారణ ప్రజల పాత్రను ఎలా పేర్కొన్నారు ?**

**జ. సామాజిక ఉద్యమాలు ఉదాహరణలో సాధారణ ప్రజల పాత్ర :**

1. నిజమైన ధైర్యానికి, స్ఫూర్తికి వీరు నిదర్శనం. సమస్యల పరిష్కారం కోసం ఆలోచిస్తారు.

2. నిరక్షరాస్యులు, గిరిజనులు ఇటువంటి ఉద్యమాలలో అసమాన పోరాట పటిమ చూపుతారు. తమ సమస్యలను పాయకుల దృష్టికి తీసుకెళతారు.

3. పోలీసులు చేసే అరెస్టులు, కాల్పులకు వీరు ఏమాత్రం భయపడరు. ఉద్యమాలు, ఊరేగింపులు, ప్రదర్శనలు, పికెటంగ్‌లలో పాల్గొంటారు.

4. అవసరమైతే వీరి కాలాన్ని, ధనాన్ని, ప్రాణాన్ని కూడా త్యాగం చెయ్యటానికి సిద్ధపడతారు.

**3. అమెరికాలోని నల్ల జాతీయులు, మైరాపైబీ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి ?**

**జ.** 1. రెండు ఉద్యమాలు ప్రాథమిక హక్కులకై పోరాడాయి. ఈ ఉద్యమాలలో మహిళలు ప్రధాన పాత్ర పోషించారు.

2. రెండు ఉద్యమాలు అహింసా పద్ధతిని పాటించాయి.

3. పోలీసులు మరియు సాయుధ దళాల నుండి ఇబ్బందులు ఎదుర్కొన్నాయి.

4. రెండు దేశాలలో ప్రజాస్వామ్యం ఉంది.

5. రాజకీయాలతో సంబంధం లేకుండా పోరాటాలు జరిగాయి.

**వ్యత్యాసాలు :**

| అమెరికాలోని నల్లజాతీయుల ఉద్యమ | మణిపురిలోని మైదాపైబీ ఉద్యమం |
|---|---|
| 1. నల్లజాతీయుల ఉద్యమానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. | 1. భారతదేశంలో మాత్రమే ఈ ఉద్యమానికి గుర్తింపు వచ్చింది. |
| 2. ఈ ఉద్యమంలో మార్టిన్ లూథర్ కింగ్ ప్రముఖపాత్ర వహించారు. | 2. ఈ ఉద్యమంలో ఇరోం షర్మిలా గృహ నిర్బంధంలో ఉన్నప్పటికి 10 సం॥రాల కంటే ఎక్కువ కాలం నిరాహార దీక్ష చేస్తోంది. |

**3. భోపాల్ గ్యాస్ దుర్ఘటన వంటి నేపథ్యంలో నిరసనలు, ఉద్యమాలకు, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను ఎలా సమీకరిస్తారో తెలుసుకొని, చర్చించండి.**

**జ.** 1. భోపాల్ గ్యాస్ దుర్ఘటన 1984వ సం॥లో డిసెంబర్ 3వ తేదీన మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగింది.

2. భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ కంపెనీ నుండి ఒక రాత్రి విషవాయువు వెలువడడం వల్ల వేలాదిమంది చనిపోయారు.

3. ప్రపంచ ప్రజలందరూ జరిగిన దుర్ఘటనను ఖండిస్తూ, బాధితులకు సంఘీభావం తెలియజేశారు.

4. అలాగే, అమెరికాలో ఉంటున్న నల్లజాతీయులు వివక్షతతో కూడిన చట్టాలకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పౌరఉద్యమం నిర్వహించారు.

**4. పునరావాసాన్ని కల్పిస్తామన్న వాగ్దానాను ఉద్యమంలో ప్రజలు ఎలా పరిగణిస్తున్నారు ?**

**జ. నర్మదా ఉద్యమంలోని ప్రజలు రెండు విషయాలు గుర్తించారు :**

1. కోల్పోయిన భూమికి నష్టపరిహారంగా ఇవ్వటానికి తగినంత భూమి లేదు, నిర్వాసితులైన ప్రజలందరికీ పునరావాసం కల్పించటం సాధ్యంకాదు. అంతేకాకుండా ఇది నష్టపరిహారం, పునరావాసానికి సంబంధించిన సమస్య కాక అభివృద్ధికి సంబంధించిన లోపభూయిష్ట దృక్పథమని ప్రజలు గుర్తించసాగారు.

2. ఈ రకమైన అభివృద్ధి వ్యవసాయాన్ని, గిరిజన ప్రజలను ఫణంగా పెట్టి పరిశ్రమలు, వాణిజ్య వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడం,సహజ వనరులను సుస్థిరం కాని పద్ధతులలో వినియోగించటంపైన ఆధారపడింది.

3. ఇది ఏద రైతులు, గిరిజనుల జీవన ప్రమాణాన్ని ఏ రకంగాను మెరుగుపరచకుండా వాళ్ళని నైపుణ్యం లేని కూలీలుగా మారుస్తుంది.

**5. రైతులను, గిరిజనులను నిర్వాసితులను చెయ్యకుండా కర్మాగారాలు కట్టడం, గనుల త్రవ్వకం, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను చేపట్టడం సాధ్యం కాదా ? ఎటువంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయి ? ఈ అంశాలపై చర్చించండి.**


**జ.** 1. రైతులను, గిరిజనులను నిర్వాసితులను చేయకుండా కర్మాగారాలు కట్టడం, గనుల త్రవ్వకం, విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను చేపట్టడం సాధ్యం కాదు. ఎందుకనగా భారతదేశం వంటి అభివృద్ధి చెందిన దేశాలతో ఆవాసాలు లేని ప్రాంతాలు చాలా తక్కువ. అంతేగాక అటువంటి ప్రాంతాలలో కర్మాగారాలు కట్టడం, గనుల తవ్వకం మొదలైనవి సాధ్యంకాదు.

2. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేటప్పుడు కొన్ని ప్రాంతాలలో నిర్వాసితులు ఎక్కువగానే ఉంటారు. వారిని దృష్టిలో పెట్టుకొంటే అభివృద్ధి సాధ్యం కాదు. కాని అక్కడ నష్టపోతున్న భూయజమానులు, ప్రజలకు తగిన నష్టపరిహారాన్ని భూముల కేటాయింపు తదితర సౌకర్యాలు త్వరితగతిని వారికి ఏర్పాటు చేయటం ద్వారా కొంతమేర నష్టాన్ని నివారించవచ్చు.

3. పెద్ద ఆనకట్టల వల్ల దేశ ప్రజలకు ఒనగూడే విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటే ఈ సమస్యలు చిన్నవిగా అనిపిస్తాయి. అదేవిధంగా ప్రభుత్వం కూడా ఇటువంటికి చేపట్టేముందు అక్కడ ప్రజలకు నష్టం భారీ స్థాయిలో ఉంటు నిర్మాణాన్ని ముందే దానివల్ల జరిగే నష్టాన్ని అంచనావేసి ప్రజలకు మేలు జరిగేలా చూడాలి. ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పించాలి.

**V. భారతదేశం పటంలో క్రింది వానిని గుర్తించుము.**

1. మణిపూర్ 2. మధ్యప్రదేశ్ 3. ఆంధ్రప్రదేశ్ 4. గుజరాత్ 5. కేరళ




❖❖❖

# 22. పౌరులు, ప్రభుత్వాలు

## ఒక మార్కు ప్రశ్నలు

**1. సమాచార హక్కు చట్టంను ఎవరు, ఎప్పుడు చేశారు ?**

**జ.** సమాచార హక్కు చట్టంను కేంద్ర ప్రభుత్వం 2005లో చేసింది.

**2. సమాచార హక్కు లేనపుడు ప్రతి ప్రభుత్వ శాఖ యొక్క కనీస బాధ్యత ఏమిటి ?**

**జ.** సమాచార హక్కు చట్టం వల్ల ఇప్పుడు ప్రతి ప్రభుత్వ శాఖకు రికార్డులను నిర్వహించి, వాటిని అడిగిన పౌరులకు అందుబాటులో ఉండాలి.

**3. జరిమాన విధించే అధికారం ఎవరికి ఉంది ?**

**జ.** రాష్ట్ర కేంద్ర సమాచార కమిషనర్లు సంబంధింత పౌరసమాచార అధికారికి జరిమానా విధించవచ్చును.

**4. ఏ చట్టం ప్రకారం మనదేశంలో ఉచిత న్యాయసేవలు అందిస్తున్నారు ?**

**జ.** "న్యాయసేవల ప్రాధికారసంస్థ (సవరణ) చట్టం 2002" ప్రకారం ఉచత సేవలు అందిస్తున్నారు.

**5. న్యాయసేవా పీఠాలను ఏర్పాటు చేయటంలో ఉద్దేశం ఏమిటి ?**

**జ.** ఆర్థిక లేదా ఏ ఇతర కారణాల వల్లనైనా ఏ పౌరుడికి కూడా న్యాయం లభించకుండా ఉండకూడదన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటుచేశారు.

**6. లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయటంలో ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి ?**

**జ.** కోర్టులలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎటువంటి ఖర్చు లేకుండా, వెంటనే పరిష్కరించుటకు లోక్ అదాలత్‌లు ఏర్పాటు చేయబడినాయి.

**7. రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థకి అధిపతిగా ఎవరుంటారు ?**

**జ.** అధిపతిగా ప్యాట్రన్ – ఇన్ ఛీఫ్‌గా రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉంటారు.

**8. సమాచార హక్కు చట్టాన్ని కేంద్రప్రభుత్వం ఏ సంవత్సరంలో ఆమోదించింది ?**

**జ.** సమాచార హక్కు చట్టాన్ని కేంద్రప్రభుత్వం 2005వ సంవత్సరంలో ఆమోదించింది.

## రెండు మార్కుల ప్రశ్నలు

**1. సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు ఏ విధంగా చేయాలి ?**

**జ.** సమాచారం కావాలన్న విన్నపాన్ని చేతితో రాసిన ఉత్తరం రూపంలో కాని ఎలక్ట్రానిక్ మెయిల్ రూపంలో కానీ ఇవ్వవచ్చు. సమాచారాన్ని ఆ రాష్ట్ర అధికార భాషలో గానీ, లేదా ఇంగ్లీషులో గానీ లేదా హిందీలో గానీ ఇవ్వవచ్చు. ఒకవేళ ఒక వ్యక్తి ఉత్తరం రాయకపోతే పౌర సమాచార అధికారి లేదా ఇంగ్లీషు లేదా రాష్ట్ర పౌర సమాచార అధికారి వద్ద మౌఖికంగా చెప్పడం ద్వారా కూడా దరఖాస్తు ఇవ్వవచ్చు.

**2. లోక్ అదాలత్ ఏ విధంగా పనిచేస్తాయి ?**

**జ.** ఇప్పుడు వీటిద్వారా న్యాయకోవిదులు, అధికారులు, అనధికార ప్రముఖులు సమక్షంలో సుహృద్భావ వాతావరణంలో పరస్పర అంగీకారంతో తగాదాలు, వివాదాలను పరిష్కరించుకోవచ్చు ఖర్చులేకుండా త్వరితగతిన న్యాయం పొందటానికి ప్రజలు ఇప్పుడు లోక్ అదాలత్‌లను ఉపయోగించుకుంటున్నారు. కోర్టులలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎటువంటి ఖర్చు లేకుండా వెంటనే పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ సహాయపడుతుంది. ఒకవేళ అప్పటికే కక్షదారులు కోర్టు రుసుము చెల్లించి ఉంటే అది కూడా వెనక్కి ఇస్తారు.

**3. న్యాయసేవల ప్రాధికార సంస్థలు నిర్వర్తించే విధులు ఏవి ?**

**జ.** 1. చట్టంలో పొందుపరిచిన ప్రకారం అర్హులైన వ్యక్తులకు న్యాయసేవలను అందించటం.

2. లోక్ అదాలత్‌లను నిర్వహించటం.

3. ముందస్తు నివారణ, వ్యూహాత్మక న్యాయ సహాయ కార్యక్రమాలను చేపట్టడం

4. న్యాయ సేవలు ప్రాదికార సంస్థ నిర్ణయించే ఇతర విధులను నిర్వర్తించడం.

**4. న్యాయసేవల ప్రాధికార సంస్థ ఉద్దేశాలు ఏమిటి ?**

**జ.** 1. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత, సమర్థ న్యాయసేవలను అందించటానికి న్యాయసేవ ప్రాధికార సంస్థ చట్టాన్ని వేయటం.

2. ఆర్థిక లేదా ఏ ఇతర కారణాల వల్లనైన ఏ పౌరుడికి న్యాయం అందరి పరిస్థితి లేకుండా చూడటం

3. సమాన అవకాశాల ప్రాతిపదికన న్యాయాన్ని అందించేలా న్యాయ వ్యవస్థ చూడటానికి లోక్ అదాలత్‌లను ఏర్పాటు చెయ్యటం.

4. కోర్టుల బయట సమర్థ ప్రత్యామ్నాయ సృజనాత్మకత వివాద పరిష్కార విధానాన్ని రూపొందించటం.

## నాలుగు మార్కుల ప్రశ్నలు

**1. సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చే ప్రభుత్వ సంస్థలేవి ?**

**జ.** సమాచార హక్కు చట్టం కిందికి వచ్చే ప్రభుత్వ సంస్థలను చట్టం ఈ కింది విధంగా గుర్తించింది.

అ. రాజ్యాంగం కింద ఏర్పడిన సంస్థ.

ఆ. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభల ప్రకారం ఏర్పడిన సంస్థ.

ఇ. సంబంధిత ప్రభుత్వ ఆదేశాలు లేదా నోటిఫికేషన్ ద్వారా ఏర్పడిన సంస్థ. ప్రభుత్వ సంస్థ, ప్రభుత్వ నియంత్రణ సంస్థ, ప్రభుత్వ నిధులు సమకూర్చిన సంస్థలు ఈ చట్టం కిందికి వస్తాయి. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గణనీయ మొత్తంలో ప్రభుత్వ నిధులు అందే స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ చట్టం కిందికి వస్తాయి.

**2. లోక్ అదాలత్ ఉద్దేశం ఏమిటి ?**

**జ.** 1. సమాన అవకాశాల ప్రాతిపదికన న్యాయాన్ని అందించేలా న్యాయవ్యవస్థ పనిచేసేలా చూడటానికి లోక్ అదాలత్‌లను ఏర్పాటుచేశారు.

2. లోక్ అదాలత్‌లను "న్యాయసేవల పీఠాల చట్టం 1987 ని 1994 లోను తిరిగి 2002లోను సవరించారు. ఈ సవరణ ప్రకారం లోక్ అదాలత్ ఏర్పాటు చేశారు.

3. లోక్ అదాలత్ అంటే ప్రజాస్వామ్య పీఠాలు, వీటిద్వారా న్యాయకోవిదులు, అధికారులు, అనధికార ప్రముఖులు, సమక్షంలో సుహృద్భావ వాతావరణంలో పరస్పర అంగీకారంతో తగాదాలు, వివాదాలు పరిష్కరించుకోవచ్చు.

4. ఖర్చు లేకుండా త్వరితగతిన న్యాయం పొందటానికి లోక్ అదాలత్‌లు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి.

5. కోర్టులలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎటువంటి ఖర్చు లేకుండా వెంటనే పరిష్కరించుకోవటానికి లోక్ అదాలత్ సహాయపడుతుంది.

**3. లోక్ అదాలత్ వల్ల ప్రయోజనాలు ఏమిటి ?**

**జ.** 1. ఎటువంటి కోర్టు రుసుము ఉండదు. ఒకవేళ కోర్టు రుసుము అప్పటికీ చెల్లించి ఉంటే లోక్ అదాలత్ కేసు పరిష్కరింప బడినప్పుడు నియమాలకు లోబడి రుసుమును తిరిగి చెల్లిస్తారు.

2. వివాదాల వేగవంత విచారణ, విదానంలో వెసులుబాటు అన్నవి లోక్ అదాలత్‌లోని ముఖ్యమైన అంశాలు. వివాదాలను లోక్ అదాలత్ పరిష్కరించే క్రమంలో పౌర విచారన స్మృత సాక్షాల చట్టం వంటి వాటిల్లో పేర్కొన్న విధానాలను ఖచ్చితంగా పాటించాలని లేదు.

3. తమ సలహాదారు ద్వారా విదాదంలోని కక్షిదారులు నేరుగా జడ్జితో సంభాషించవచ్చు. ఇది సాధారణ న్యాయస్థానాల్లో సాధ్యం కాదు.

4. లోక్ అదాలత్ ఇచ్చే తీర్పును వాది, ప్రతివాదులు గౌరవించాలి. సివిల్ కోర్టు ఇచ్చే తీర్పుకి వుండే విలువ దీనికి కూడా ఉంటుంది. వివాద అంతిమ పరిష్కారం ఆలస్యం కాకుండా ఉండటానికి దీనిపై అప్పీలును అనుమతించరు.

5. అడ్వకేట్ల ద్వారా ఉచిత న్యాయ సలహా అందిస్తారు. కోర్టులలో కేసును వాదించటానికి అడ్వకేట్లను నియమిస్తారు. ఉచిత న్యాయసేవలు, మద్దతుకి అర్హులైన వ్యక్తులకు సంబంధించిన కోర్టు కేసులలో కోర్టు ఖర్చులను భరిస్తారు, తీర్పు నకళ్ళను ఉచితంగా అందజేస్తారు.

**4. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగుపరచటం పర్యవేక్షించటం ఎలా సాధ్యమవుతుంది ?**

**జ. మెరుగుపరచటం :**

1. ప్రజాస్వామిక వ్యవస్థలలో ప్రభుత్వాలు ప్రజలకు బాధ్యత వహించి వారికి జవాబుదారీగా ఉండాలి. ఏ విషయం మీదైనా ప్రజలు సమాచారం అడగవచ్చు. కనుక ఎల్లప్పుడూ ప్రభుత్వ సంస్థలు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి.

2. ప్రతి ప్రభుత్వ శాఖ, కొన్ని నియమ నిబంధనల ఆధారంగా పనిచేస్తుంది. కొన్ని రికార్డులను నిర్వహించాలి. తీసుకున్న నిర్ణయాల వివరణ ఉండాలి. దీని కొకు రికార్డులను, రిజిస్టర్‌లను, నివేదికలను, డాక్యుమెంట్లను నిర్వహించాలి.

3. ప్రతి వ్యవస్థ, తన విధి నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత వహించాలి. విధులను సక్రమంగా నిర్వర్తించాలి.

4. సమాచార హక్కు చట్టం వలన ఇప్పుడు ప్రతి ప్రభుత్వ శాఖ రికార్డులను నిర్వహించి, వాటిని అడిగిన పౌరులకు అందుబాటులో ఉంచాలి.

**పర్యవేక్షణ :**

5. ప్రతి ప్రభుత్వశాఖలో ఒక పౌర సమాచార అధికారి ఉండాలి. అదే శాఖలో ఒక అప్పిలేట్ అధికారి ఉండాలి.

6. అన్ని శాఖల అప్పిలేట్ అధికారులు, పౌర సమాచార అధికారులు రాష్ట్ర,పౌర సమాచార కార్యాలయానికి జవాబుదారీగా ఉంటారు.

7. రాష్ట్ర సమాచార కమిషనర్లు ఉంటారు. కేంద్ర సమాచారర కమిషనర్లు ఉంటారు.

   మనం సమాచారం కొరకు దరఖాస్తు చేసినపుడు, ఆయా సమాచార అధికారులు సమాచారం ఇవ్వని పక్షంలో రాష్ట్ర, కేంద్ర సమాచార కమిషనర్లు జవాబుదారీగా ఉంటారు. అవసరం అయితే వీరు ఆ సమాచార అధికారికి జరిమానా కూడా విధించవచ్చు.

**ఈ క్రింది ఖాళీలను పూరింపుము.**

1. సమాచార హక్కు చట్ట సవరణ చేసే అధికారము .................... కు కలదు. **(పార్లమెంట్‌కు)**

2. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాలు ................. కు బాధ్యత వహించాలి. **(ప్రజలకు)**

3. భారతదేశం ......................... ప్రజాస్వామ్యమును అమెరికాదేశం ................ ప్రజాస్వామ్యమును అనుసరించుచున్నాయి. **(పార్లమెంటరీ, అధ్యక్ష)**

4. సమాచారం కోరుతున్న వ్యక్తి ............ఉంటే రుసుము చెల్లించనవసరం లేదు.

   **(దారిద్ర్య రేఖకు దిగువన ఉండే రేఖ (BPL (Below Poverty Line)))**

**క్రింది వానిని విస్తరించి వ్రాయుము.**

5. PIO ........................ **(పౌర సమాచార అధికారి (Public Information Officer))**

6. PWD........................... **(ప్రజాపనుల శాఖ (Public Works Department))**

7. SIO ........................ **(రాష్ట్రస్థాయి పౌర సమాచార అధికారి (State Public Information Officer))**

8. SPIC...................... **(రాష్ట్ర పౌర సమాచార కమిషనర్ (State Public Information Officer))**

9. CIO..................... **(కేంద్రప్రభుత్వ సమాచార అధికారి (Central Information Officer))**

10. CPIC...................... **(కేంద్ర పౌర సమాచార కమిషనర్ (Central Public Information Commissioner))**

11. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం ................. **(2005)**

12. స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలు

1. ప్రధాన ఎన్నికల కమిషనరు

2. న్యాయవ్యవస్థ

3. సమాచార కార్యాలయాలు

13. సమాచార హక్కు చట్టం నుండి (RTI) మినహాయింపు కలిగినది ................. **(సైనిక దళాలు)**

14. సమాచారం పొందటానికి చెల్లించవలసిన రుసుము ........................ **(5 రూ.నుండి 10 రూ.వరకు)**

❖❖❖

# మాదిరి ప్రశ్నాపత్రము

సమయం : $2^1/_2$ గంటలు
మొత్తం మార్కులు : 50

విషయము : సాంఘికశాస్త్రము
తరగతి : 10

## PAPER – I

పార్టు : A

Marks : 35

### SECTION – I

**Time : 2 hours** **5 × 2 = 10**

**సూచనలు : 1) ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.**

### Group – A

1. గంగా సింధూ మైదానంలో జనసాంద్రత అధికంగా ఉండడానికి గల కారణాలు తెల్పుము.
2. "పట్టణీకరణ పెరగకుంటే ప్రజల అవకాశాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాలు పెరగడం వంటి ఒక్కటే కాదు. దానివల్ల ఎన్నో సమస్యలు కూడా ఉత్పన్నమవుతాయి". "పట్టణ ప్రజల జీవన పరిస్థితులపై నీ అభిప్రాయం ఏమిటి ?
3. క్రింది పాఠ్యాంశాన్ని చదివి, ప్రశ్నకు జవాబు వ్రాయండి.

   ఒక ప్రాంతంలో ఒక నిర్దిష్ట సమయంలోని వాతావరణ పరిస్థితులను "వాతావరణం (వెదర్)" అంటారు. ఒక విశాల ప్రాంతంలో కొన్ని సంవత్సరాలపాటు ఒక క్రమాన్ని కనబరచే వాతావరణ పరిస్థితులను "శీతోష్ణస్థితి" అంటారు. సాధారణ పరిస్థితుల ఆధారంగా సంవత్సరాన్ని కాలాలుగా విభజిస్తారు.

ప్రశ్న : భారతదేశంలో అన్ని ప్రాంతాలలో శీతోష్ణస్థితి ఒకే విధంగా ఉంటుందా ? కారణాలు ఊహించండి.

4. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి ?

### Group – B

5. భారతదేశ ప్రజలు వాణిజ్య సరళీకరణ వల్ల ఏ విధంగా లాభపడ్డారు ?
6. బహుళజాతి కంపెనీలన్నీ దాదాపుగా అమెరికా, జపాన్, ఐరోపాలకు చెందినవే. కారణాలు ఊహించండి.
7. మీ దగ్గరలోని చౌకధరల దుకాణానికి వెళ్ళి దాని పనితీరుని తెల్పుతూ వ్యాసం రాయండి.
8. స్థానిక జీవనానికి, జీవనోపాదులకు పరిసరాలతో జీవనం చాలా ముఖ్యమైనది. దీనిని అభినందిస్తూ రాయుము.

### SECTION – II

**సూచనలు : 1) క్రింది ప్రశ్నలలో నాలుగింటికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.** **4 × 1 = 4**

9. భారతదేశ ద్వీపకల్పం అన్న పదాన్ని తరచుగా ఎందుకు ఉపయోగిస్తారు ?
10. వలస కుటుంబాలలోని అధికశాతం పిల్లలు బడి మధ్యలోనే మానేస్తారు. కారణాలు వివరించండి.
11. మీ ప్రాంతంలో కాలానుగుణ వలసలను వివరింపుము.
12. సేవారంగం వాటా పెరుగుతున్ననూ వ్యవసాయమే ప్రధాన ఉపాధిరంగంగా ఉండడానికి కారణమేమిటి ?
13. బహుళ పంటల సాగు ఏ విధంగా ఆర్థికంగా మేలని మీరు భావిస్తున్నారు ?
14. వైవిధ్యీకరణ వ్యవసాయం అవసరం అని నీవు భావిస్తున్నావా ?


## SECTION – III

**సూచనలు : 1) ప్రతి విభాగము నుండి రెండేసి ప్రశ్నల చొప్పున నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.**
**2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు** **4 × 4 = 16**

## Group – A

15. పర్వతాలు, పీఠభూములు, ఎడారులలో నివసించే ప్రజల జీవన స్థాయి మైదానాలలో నివసించే ప్రజల జీవన స్థాయి కన్నా తక్కువగా ఉంటుంది. దీనితో నీవు ఏకీభవిస్తావా ?

16. దిగువ ఇవ్వబడిన క్లైమోగ్రాఫ్‌ను పరిశీలించి ప్రశ్నలకు తగిన సమాధానములిమ్ము.




i) ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది .

ii) ఏ నెలల్లో అత్యధిక, అతల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి ?

iii) జూన్, అక్టోబర్‌ల మధ్య గరిష్ట వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది ?

iv) మార్చి, మే నెలలో మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది ?

v) ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పులకు కారణమయ్యే భౌగోళిక అంశాలను పేర్కొనండి.

17. అంతర్గత వలసలు, అంతర్జాతీయ వలసలు మధ్యగల పోలికలు, తేడాలు పేర్కొనుము.

18. భూగోళం వేడెక్కడానికి మానవుడు కూడా కారణము వివరించుము.

## Group – B

19. 70 సం॥ స్వాతంత్ర్య కాలంలో భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉంది. భారతదేశ అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉంది. భారతదేశ అభివృద్ధికి ఏవైనా సూచనలు చేయగలవా? ఆలోచించండి.

20. దిగువ పట్టణంలో భారతదేశంలోని పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు 2009-10 సం॥నికి ఇవ్వబడ్డాయి. వాటిని పరిశీలించి ప్రశ్నలకు జవాబులిమ్ము.

| రంగం | నివాసస్థలం | | స్త్రీ పురుషులు | | మొత్తం కార్మికులు |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | |
| వ్యవసాయరంగం | 68 | 08 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవలరంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

1. పట్టణ ప్రాతంలో సేవల రంగంలో పనిచేసే కార్మికుల శాతం ఎంత ?
2. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయరంగంలో గల కార్మికుల శాతం ఎంత ?
3. పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న స్త్రీల శాతం ఎంత ?
4. ఏ రంగంలో పురుషులు అతి తక్కువ శాతం పనిచేస్తున్నారు ?
5. ఏ రంగంలో స్త్రీలు ఎక్కువ శాతం పనిచేస్తున్నారు ?

21. హిమాచలప్రదేశ్‌లోని పాఠశాల విద్యా విప్లవం లాంటిది మీ ప్రాంతంలో ఏమైనా జరిగిందా? వివరించండి.

22. మీ గ్రామంలో సాగునీటి వనరుల గురించిన సమాచారాన్ని సేకరించి వ్రాయండి.


## SECTION – IV

**సూచనలు : 1) ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు నిమ్ము.**

**2) ఈ ప్రశ్నకు ఐదు మార్కులు.** **1 × 5 = 5**

**23. ఎ) భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించుము.**


1. హిమాలయాలు 2. పశ్చిమ కనుమలు 3. సింధునది 4. అనైముడి 5. ఇందిరాపాయింట్.



**(లేదా)**

**బి) ప్రపంచ పటములో క్రింది దేశాలను గుర్తించుము.**

1. అమెరికా 2. మెక్సికో 3. స్పెయిన్ 4. చైనా 5. ఇండియా



*Time : 30 Minutes* **PART – B** *Marks : 15*

**సూచన : ఈక్రింది వాటికి సరియైన సమాధానమును ఎన్నుకొని ఎదురుగా గల బ్రాకెట్లలో వ్రాయండి.** **$20 \times {}^{1}/_{2} = 10$**

1. థార్ ఎడారిలో గల ఒకే ఒక నది . ..................... ( )
   A) లూనీ B) నర్మద C) కావేరి D) ఏదీకాదు
2. భారతదేశం ఆసియా ఖండంలో ఈ భాగాన ఉంది. ( )
   A) పడమర B) ఉత్తరం C) దక్షిణం D) తూర్పు
3. ఈ క్రింది వాటిలో హరితగృహ వాయువు ఏది ? ( )
   A) కార్బన్‌డైఆక్సైడ్ B) ఆక్సిజన్ C) మీథేన్ D) కార్బన్ మోనాక్సైడ్
4. భారతదేశంలోని అసంఘటితరంగ కార్మికుల శాతం ............. ( )
   A) 80% B) 65% C) 83% D) 92%
5. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఇచ్చట కలదు. ( )
   A) హైదరాబాద్ B) చెన్నై C) విజయవాడ D) ఢిల్లీ
6. భారతదేశ వైశాల్యం ( )
   A) 32.8 లక్షల చదరపు కిలోమీటర్లు B) 32.7 లక్షల చదరపు కిలోమీటర్లు
   C) 33.8 లక్షల చదరపు కిలోమీటర్లు D) 33.9 లక్షల చదరపు కిలోమీటర్లు
7. జనసాంద్రత అనగా .......... ( )
   A) నిర్దిష్ట కాలంలో పెరిగిన జనాభా B) జనాభా పెరుగుదల శాతం
   C) చదరపు మీటరులో నివసించే జనాభా D) ఒక చ.కి.మీ. నివసించే జనాభా
8. భారతదేశంలో మొదట జనగణన జరిగిన సంవత్సరము .............. ( )
   A) 1863 B) 1872 C) 1861 D) 1849
9. భారత రాష్ట్రాలలో పురుషులకన్నా స్త్రీలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ............ ( )
   A) హర్యానా B) కేరళ C) ఆంధ్రప్రదేశ్ D) పంజాబ్
10. ఈ క్రింది వాటిలో ఉత్పత్తి కారకం కానిది.................. ( )
    A) భూమి B) శ్రమ
    C) రవాణా సౌకర్యాలు D) మూలధనం
11. 1943–45 సంవత్సరాల మధ్య తీవ్రమైన కరువు సంభవించిన ప్రాంతం ( )
    A) పంజాబ్ B) గుజరాత్ C) కేరళ D) బెంగాల్
12. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం ............. ( )
    A) భారతదేశం B) రష్యా C) అమెరికా D) చైనా
13. ఆల్‌మట్టి డ్యామ్ ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించిన వివాదం ............ ( )
    A) ఆంధ్రప్రదేశ్–కర్నాటక B) కర్నాటక–మహారాష్ట్ర
    C) ఆంధ్రప్రదేశ్–తమిళనాడు D) మహారాష్ట్ర–గుజరాత్
14. చిప్కో అనగా ......................... ( )
    A) చెట్లను నరకడం B) చెట్లను పెంచడం
    C) చెట్లను హత్తుకోవడం D) పైవన్నీ

15. "సైలెంట్ స్ప్రింగ్" పుస్తకం రచయిత .................. ( )
A) రాచెల్ కార్సన్ B) థామస్‌హాబ్స్ C) గోర్కి D) జాన్‌లాక్

16. W.T.O. అనగా .............. ( )
A) వరల్డ్ టొబాకో ఆర్గనైజేషన్ B) వరల్డ్ ట్రావెల్ ఆర్గనైజేషన్
C) వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ D) వెల్త్ ట్యాక్స్ ఆర్గనైజేషన్

17. బావా మహాలియా ఈ రాష్ట్రానికి చెందినవారు ................ ( )
A) ఆంధ్రప్రదేశ్ B) మధ్యప్రదేశ్
C) అరుణాచలప్రదేశ్ D) హిమాచలప్రదేశ్

18. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం తయారైన సంవత్సరము ............... ( )
A) 2002 B) 2003 C) 2004 D) 2005

19. గనుల నిర్వహణ ఏ రంగానికి చెందినది ? ( )
A) ప్రాథమిక రంగం B) ద్వితీయ రంగం C) తృతీయ రంగం D) A మరియు B

20. "ప్రపంచీకరణ" అన్నది ఏ శతాబ్దపు చివరి పరిణామం ? ( )
A) 19వ శతాబ్దం B) 20వ శతాబ్దం C) 18వ శతాబ్దం D) A మరియు B

**II. ఈక్రింది ఖాళీలను పూరించండి.** $5 \times {}^{1}/_{2} = 2\ {}^{1}/_{2}$

21. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ................ అంటారు.
22. I.B.R.D. ని విస్తరించగా ................................
23. లక్షదీవులు ...............చేత నిర్మితమైనాయి.
24. విమానాశ్రయ నగరాలను ................ అని కూడా అంటారు.
25. స్థిరపెట్టుబడిని .................... అని కూడా అంటారు.

**III. ఈ క్రింది వాటిని జతపరచండి.** $5 \times {}^{1}/_{2} = 2\ {}^{1}/_{2}$

| Group A | | Group B |
|---|---|---|
| 26. ధారవి ........... | ( ) | A. ఎదుగుదల |
| 27. ప్రోటీన్లు | ( ) | B. శ్రామికుల వలస |
| 28. 19వ శతాబ్దం | ( ) | C. జనవరి |
| 29. టీచరు .......... | ( ) | D. మే |
| 30. చల్లగా ఉండే నేల | ( ) | E. వ్యవస్థీకృత రంగం |
| | | F. ముంబాయిలో మురికి వాడ |
| | | G. అవ్యవస్థీకృత రంగం |

## జవాబులు

I 1. A 2. B 3. B 4. D 5. D 6. D 7. D 8. B 9. B 10. C
11. A 12. B 13. A 14. C 15. C 16. C 17. B 18. D 19. A 20. B

II. 21. దో ఆబ్ 22. పునర్నిర్మాణం, అభివృద్ధి, అంతర్జాతీయ బ్యాంకు 23. ప్రవాళ బిత్తికలు
24. ఏరోట్రోపాలిస్ 25. భౌతిక పెట్టుబడి

III. 26. G 27. A 28. B 29. E 30. C

✻✻✻✻

# మాదిరి ప్రశ్నాపత్రము

సమయం : $2^1/_2$ గంటలు
మొత్తం మార్కులు : 50

విషయము : సాంఘికశాస్త్రము
తరగతి : 10

## PAPER – II

పార్టు : A

Marks : 35

### SECTION – I

Time : 2 hours

5 × 2 = 10

సూచనలు : 1) ప్రతి గ్రూపు నుండి రెండింటికి తక్కువ లేకుండా ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

### Group – A

1. సమాజిక ఉద్యమాలు మౌళిక అంశాలేవి ?
2. వియత్నాం స్వాతంత్ర్యం సాధించడంలో పేద రైతులే కీలకపాత్ర పోషించారు. అందుకు ప్రతిగా ప్రభుత్వం వారి అభివృద్ధికి చేపట్టిన చర్యలేవి ? వివరింపుము.
3. క్రింది పాఠ్యాంశాన్ని చదివి "స్టాలిన్ కాలంలో రష్యా అగ్రశ్రేణి రాజ్యంగా ఎలా రూపొందారో" పేర్కొనుము.

   1924లో లెనిన్ చనిపోయిన తరువాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా స్టాలిన్ అయ్యాడు. తరువాత దశాబ్దంలో అతను తన పూర్తి నియంత్రణను సాధించుకొని వ్యతిరేకత అన్నది లేకుండా చేశాడు. ఎవరూ శాసించటానికి లేని అధికారంతో సోవియట్ రష్యాని బలమైన ఆర్థికశక్తిగా మలిచారు.
4. నాజీ పాలనలో జర్మనీలో ఎదరైన అనుభవాల నేపథ్యంలో రాజకీయ మార్పులపై నీ స్పందన ఏమిటి ?

### Group – B

5. రాజ్యాంగం అనగానేమి ? ఏ దేశానికైనా రాజ్యాంగం అవసరమా ?
6. కింది సమాచారం చదవండి. ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.

   "కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి జాతీయ ప్రాంతీయ పార్టీలు కలిసి ఒప్పందాలకు రావలసిన వచ్చింది. దీనివల్ల రాజకీయ దృష్టి కోణాల పట్ల కేంద్రప్రభుత్వాలు సున్నితంగా వ్యవహరించవలసిన పరిస్థితి ఏర్పడింది.

   ప్రశ్న : సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అనిశ్చితికి దోహదపడుతున్నాయి. వ్యాఖ్యానించండి.
7. అవినీతి, లంచగొండితనం, నిరక్షరాస్యతల వల్ల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పదకాలు ఏవి సక్రమంగా ప్రజలకు అందడం లేదు. అవి సక్రమంగా అమలు కావాలంటే ఎలాంటి చర్యలు చేపట్టాలి ?
8. భాష ఒక్కటే రాష్ట్రాల పునర్విభజనకు ఆధారం కాకూడదు. ఏవైనా ఇతర కారణాలను సూచించగలరా ?

**SECTION – II**

**సూచనలు : 1) క్రింది ప్రశ్నలలో నాలుగింటికి ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 4 × 1 = 4**

9. స్వేచ్ఛ మనకు రాజ్యాంగం ప్రసాదించిన ఒక వరం అంటారు. ఇలా భారత రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరచిన మౌలిక ఆదర్శాల గురించి వ్రాయండి.
10. భూమల ఏకీకరణ అనగానేమి ?
11. సార్వజనీన వయోజన ఓటు హక్కును భారతదేశం ఏ విధంగా అమలు జరిపింది ?
12. మీ పాఠశాల విద్యార్థులకు అందవలసిన ప్రయోజనాల జాబితాను తయారు చేయండి.
13. గ్రీన్‌హౌస్ ఉద్యమంను అభినందిస్తూ వ్రాయుము.
14. అప్పిలేట్ అధికారి అనగానేమి ?

**SECTION – III**

**సూచనలు : 1) ప్రతి విభాగము నుండి రెండేసి ప్రశ్నల చొప్పున నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.**

**2) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు 4 × 4 = 16**

## Group – A

15. 20వ శతాబ్దం తీవ్ర సంచలనాల యుగం" అంటారు. వివరింపుము.
16. ప్రపంచములు సంభవించిన రెండు ప్రపంచ యుద్ధంకు గల ప్రధాన కారణములను పేర్కొనండి.
17. యూదులను జర్మనీకి శత్రువులుగా చేయాలని హిట్లర్ కోరుకున్నాడని మీరు భావిస్తున్నారా? ఎందుకు ?
18. అరబ్బులు, పాలస్తీనియన్లు మధ్య ఘర్షణలకు కారణాలు ఏవి ?

## Group – B

19. సమాఖ్య రాజ్యం అంటే ఏమిటి ? అమెరికా రాజ్యాంగంలోని ఏఏ అంశాలు భారత రాజ్యాంగ సమాఖ్య లక్షణాలో గుర్తించవచ్చు ?
20. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులలో సామాజిక – ఆర్థిక మార్పు తీసుకొని రావడానికి ఏ చర్యలు చేపట్టారు?
21. సామాచార హక్కుకు కూడ కొన్ని పరిమితులున్నాయి. చర్చించుము.
22. 1935 చట్టం ఇచ్చిన అధికారాలకు భారతీయులు బ్రిటిష్ పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలా ?

## SECTION – IV

సూచనలు : 1) ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు నిమ్ము.


2) ఈ ప్రశ్నకు ఐదు మార్కులు. **1 × 5 = 5**

**23.** ఎ) ప్రపంచ పటములో క్రింది వానిని గుర్తించుము.

1. జర్మనీ 2. పాకిస్థాన్ 3. చైనా 4. దక్షిణాఫ్రికా 5. ఈజిప్టు

**(లేదా)**

1. ఫ్రాన్స్ 2. వియత్నాం 3. క్యూబా 4. జపాన్ 5. న్యూయార్క్



*Time : 30 Minutes* **PART – B** *Marks : 15*

**సూచన : ఈక్రింది వాటికి సరియైన సమాధానమును ఎన్నుకొని ఎదురుగా గల బ్రాకెట్లలో వ్రాయండి.** **20 × $^1/_2$ = 10**

1. ఈక్రింది వానిలో ఐక్యరాజ్యసమితిలో సభ్యదేశాలు . ..................... ( )
   A) ఫ్రాన్సు, ఇంగ్లాండ్, జర్మనీ, చైనా, రష్యా B) చైనా, రష్యా, ఇంగ్లాండ్, ఇటలీ
   C) చైనా, రష్యా, ఫ్రానుస, ఇంగ్లాండ్, హాలెండ్ D) ఫ్రాన్స్, చైనా, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా
2. ఈక్రింది వానిలో ప్రపంచ ఆదిపత్యం కోసం పోటీపడిన దేశం ........... ( )
   A) భారతదేశం B) జర్మనీ C) దక్షిణాఫ్రికా D) దక్షిణ కొరియా
3. జర్మనీ పార్లమెంటు యొక్క పేరు .................. ( )
   A) పార్లమెంటు B) రీచ్‌స్టాగ్ C) హౌస్ ఆఫ్ కామర్స్ D) పైవి ఏవీకాదు
4. 2011 నాటికి ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాల సంఖ్య .............. ( )
   A) 173 B) 183 C) 193 D) 203
5. క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం ............... ( )
   A) 1940 B) 1946 C) 1947 D) 1942
6. లెనిన్ నాయకత్వం వహించిన పార్టీ ( )
   A) కమ్యూనిస్ట్ పార్టీ B) మెన్షవిక్ పార్టీ C) కాంగ్రెస్ పార్టీ D) బోల్షివిక్ పార్టీ
7. వర్సెయిల్స్ ఒప్పందంలో ముగిసిన యుద్ధం .......... ( )
   A) రెండవ ప్రపంచ యుద్ధం B) రష్యా–జపాన్ యుద్ధం
   C) మొదటి ప్రపంచ యుద్ధం D) గులాబీల యుద్ధం
8. క్రింది రాష్ట్రాలలో హిందీని వ్యతిరేకిస్తున్న రాష్ట్రం .............. ( )
   A) ఆంధ్రప్రదేశ్ B) కర్ణాటక C) కేరళ D) తమిళనాడు
9. గుయోమిందాంగ్ పార్టీ ఈ దేశానికి చెందినది ............ ( )
   A) జపాన్ B) చైనా C) వియత్నాం D) అమెరికా
10. క్యాబినెట్ మిషన్‌ను నియమించిన సంవత్సరము ................. ( )
    A) 1905 B) 1950 C) 1936 D) 1946
11. ప్రస్తుత 'బర్మా'ను ఈ విధంగా పిలుస్తారు ? ( )
    A) సూడాన్ B) మయన్మార్ C) తైవాన్ D) సిరియా
12. జె.యం. కీన్స్ ఒక ..................... ( )
    A) పర్యావరణ వేత్త B) మానవహక్కుల వేత్త
    C) ఆర్థికవేత్త D) పారిశ్రామికవేత్త
13. "సారే జహాసే అచ్చా ........" కవిత వ్రాసిన ఉర్దూ కవి ( )
    A) మహమ్మద్ రఫీ B) మహమ్మద్ ఇక్బాల్ C) కుతుబుద్దీన్ D) షా ఆలం
14. భారతదేశంలో స్వదేశీ సంస్థానాలను విలీనం బాధ్యతను చేపట్టినది ?.................. ( )
    A) జవహర్‌లాల్ నెహ్రూ B) బాబూ రాజేంద్రప్రసాద్
    C) డబ్ల్యు.సి. బెనర్జీ D) సర్దార్ వల్లభాయ్ పటేల్

15. "ద్రవిడ్ మున్నేటి ఖజగం" ప్రాంతీయపార్టీ ఈ రాష్ట్రానికి చెందినది. ( )
A) కేరళ B) తమిళనాడు C) కర్నాటక D) అస్సాం

16. సమాచార హక్కు చట్టం కేంద్రప్రభుత్వం ఆమోదించిన సంవత్సరము .............. ( )
A) 2005 B) 2006 C) 2007 D) 2008

17. అలీనోద్యమ మూల పురుషులు ............... ( )
A) నెహ్రూ B) సుకర్నో C) మార్షల్ టిట్ D) పై అందరూ

18. "సైలెంట్ వ్యాలీ" ఈ రాష్ట్రంల కలదు. ............... ( )
A) ఆంధ్రప్రదేశ్ B) కేరళ C) కర్నాటక D) తమిళనాడు

19. భారత్–పాకిస్థాన్ల మధ్య సిమ్లా ఒప్పందం జరిగిన సంవత్సరము ............ ( )
A) 1971 B) 1972 C) 1973 D) 1974

20. 1971లో అమెరికా అణుపరీక్ష జరిపిన ప్రదేశ్ ( )
A) హడ్సన్ అఖాతం B) అలస్కా ప్రాంతం C) విక్టోరియాదీవి D) మిచిగాన్ సరస్సు

**II. ఈక్రింది ఖాళీలను పూరించండి.** $5 \times 1/2 = 2\ 1/2$

21. NATO ను విస్తరింపుము. ....................................
22. ఆధునిక చైనా నిర్మాతగా ................. పేర్కొంటారు.
23. ప్రజాన్యాయ పీఠాలను .............. అని కూడా అంటారు.
24. ............. అన్న పదములు భారత రాజ్యాంగ ప్రారంభమవుతుంది.
25. ముసాయిదా సంఘంలోని సభ్యుల సంఖ్య .................

**III. ఈ క్రింది వాటిని జతపరచండి.** $5 \times 1/2 = 2\ 1/2$

| Group A | | Group B |
|---|---|---|
| 26. వర్సెయిల్స్ సంధి | ( ) | A. 1898 |
| 27. కొమిన్‌టర్న్ ఏర్పాటు | ( ) | B. 1906 |
| 28. వియత్నాం ఆక్రమణ | ( ) | C. 1919 |
| 29. ముస్లింలీగ్ ఏర్పాటు | ( ) | D. 120 |
| 30. అలీన దేశాల సంఖ్య | ( ) | E. 1940 |
| | | F. 1918 |

✻✻✻✻